జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 12 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 35 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: దశమి - 25:19:57 వరకు నక్షత్రంశ్రావణ - 15:14:40 వరకు కరణంవణిజ - 13:06:00 వరకు, విష్టి - 25:19:57 వరకు పక్షంకృష్ణ యోగంసాధ్య - 18:14:38 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## ఈ సారి వర్షాలు తక్కువే

**జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం**

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మిగతా1 2లో..

## తెలుగు రాష్ట్రాల ఐటిడిఎల బలోపేతం

**ఒకరోజు కార్యశాలలో కేంద్ర డైరెక్టర్ సమీక్ష**

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఐటీడీఏల బలోపేత చర్యలపై కేంద్ర ప్రభుత్వం, గిరిజన మంత్రిత్వ

మిగతా 2లో..



# కొలిక్కి వచ్చేనా?

**ఆలస్యంగా ఇస్లామాబాద్ చర్చలు**

**దౌత్యం విఫలం అయితే పంథా మార్చుకుంటాం**

- యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు
- మా వద్ద నాణ్యమైన చమురు ఉంది
- కొనడానికి ముందుకు రండి: ట్రంప్ పిలుపు



ఇస్లామాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): యూఎస్, ఇరాన్‌ల మధ్య ఇస్లామాబాద్ వేదికగా చర్చలు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. చర్చలకు ముందే ఇరాన్ పలు షరతులు విధించిందన్న వార్తల నేపథ్యంలో దాదాపు ఐదు గంటల ఆలస్యంగా చర్చలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లో నిజాయతీ ఎంత ఉందో గమనిస్తుంటానని అన్నారు. చర్చల ఫలితం ఎలా ఉంటుందో తాను చెప్పలేనని కూడా అన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇరాన్‌ను విఫలమవుతున్న దేశంగా అభివర్ణించారు. దౌత్యం విఫలమైతే యూఎస్ తన పంథాను పూర్తిగా మార్చుకుంటుందని అన్నారు. ఇరాన్‌తో మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉందని పరోక్షంగా సంకేతాలిచ్చారు. 'సమీప భవిష్యత్తులోనే హోర్ముజ్ తెరుచుకుంటుంది' అని కూడా చెప్పారు. హోర్ముజ్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇక యూఎస్‌తో తమ ప్రభుత్వ చర్చలు కొనసాగుతాయని ఇరాన్ ప్రభుత్వ మీడియాలోనూ వార్తలు వెలువడ్డాయి. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇస్లామాబాద్‌లో దిగాక కూడా

మిగతా 2లో..

# దక్షిణాదిపై కక్ష

- ఉత్తరాదిలో ఎంపి సీట్లు పెంచుకునే కుట్ర
- దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరిచే కుట్ర
- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011జనాభా లెక్కలతో పునర్విభజన సరికాదు

**42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్**

**బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం**

**పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి**






హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి

మిగతా 2లో..

# అరుదైన దృశ్యం

**మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి**

**పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ**



న్యూఢిల్లీ,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించుకున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి

మిగతా 12లో..

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**అధికారికంగా ప్రకటించిన బోర్డు**

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్

మిగతా 2లో..

## 20న మోతెలో భారీ బహిరంగ సభ

**సభాస్థలిని పరిశీలించిన బిఆర్‌ఎస్ నేతలు**

జగిత్యాల,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా

మిగతా 12లో..

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

**విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం**

**అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ**

**కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన**



హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని

మిగతా 12లో..

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. అవి కేసీఆర్ ఎన్నికలే



**కేసీఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు**

**అనేక హామీలతో డబ్బా కొటట్ఇన రేవంత్**

**నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం**

**ఇబ్రహింపట్నం కార్యకర్తల భేటీలో కేటీఆర్**

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ

మిగతా 2లో..

## ఎక్సైజ్ కమిషనర్ తీరుతో మనస్తాపం

**ఉద్యోగానికి రాజీనామా చేసిన డిప్యూటి**

నిజామాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): జిల్లా ఎక్సైజ్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మధ్య వివాదం తీవ్ర కలకలం రేపుతోంది. ఎక్సైజ్ కమిషనర్ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దూషిస్తున్నారని డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆరోపించారు. తన 30 ఏళ్ల సేవలను వదులుకుంటూ

మిగతా 12లో..

# సంపాదకీయం

## జగన్.. చపలచిత్త రాజకీయాలు!

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేధను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

# కొలిక్కి వచ్చేనా?

మొదటిపేజీ తరువాయి..

వాన్స్ బృందం ఇరాన్‌తో చర్చలు ప్రారంభించలేదు. ఇరాన్ విధించిన షరతులు, పరస్పర అపనమ్మకం కారణంగా చర్చలు ఆలస్యంగా ప్రారంభమైనట్టు సమాచారం. నేరుగా చర్చలు జరపడం సాధ్యం కాని పక్షంలో పాక్ మధ్యవర్తిగా త్రైపాక్షిక చర్చలు జరిగే అవకాశం ఉన్నట్టు కూడా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్‌తో శాంతి చర్చలకు ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు అతిపెద్ద చమురు ఆర్థిక వ్యవస్థలైన రష్యా, సౌదీ అరేబియా కంటే తమ వద్దే ఎక్కువ చమురు ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత నాణ్యత కలిగిన చమురు, గ్యాస్‌ను నింపుకోవడానికి ప్రపంచ దేశాలకు చెందిన అనేక ఖాళీ చమురు ట్యాంకర్లు అమెరికా తీరం వైపు వస్తున్నాయని పేర్కొన్నారు. 'మేము మీకోసం ఎదురు చూస్తున్నాం.. త్వరితగతిన స్పందించండి' అంటూ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడికైనా చమురు ఎగుమతి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు. మరికొన్ని గంటల్లో ఇరుదేశాల మధ్య చర్చలు ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో ఇరాన్ అమెరికాకు పలు షరతులు విధిస్తుండడంతో కాల్పుల విరమణ ప్రయత్నాలు ఆలస్యమవుతున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం పాకిస్థాన్‌కు వచ్చి నాలుగు గంటలకు పైగా అయినప్పటికీ, ఇరాన్ ప్రతినిధులతో ఇంకా ప్రత్యక్ష చర్చలు జరపలేదు. పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ ఇప్పటికే వాన్స్‌తో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇరాన్ అధికారుల బృందం పాక్ అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌లో కాల్పుల విరమణ, స్తంభింపజేసిన ఇరాన్ నిధుల విడుదల అనే రెండు షరతులను ఇరాన్ అమెరికా ముందు ఉంచింది. అవి అమలైతేనే చర్చలు జరుగుతాయని స్పష్టం చేసింది.

# దక్షిణాదిపై కక్ష

మొదటిపేజీ తరువాయి..

రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళు తున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఃయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. అవి కేసీఆర్ ఎన్నికలే

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిాదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.



## ఈ సారి వర్షాలు తక్కువే

మొదటిపేజీ తరువాయి..

బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్- సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.



## తెలుగు రాష్ట్రాల ఐటిడిఎల బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

శాఖ, హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో కార్యశాల నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డా. వర్నాలి డేకా హాజరయ్యారు.సమావేశంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేస్తూ డా. వి. సముజ్వల, సంచాలకులు, గిరిజన సాంస్కృతిక - శిక్షణా సంస్థ ఈ కార్యశాలకు తెలంగాణ, ఆంధప్రదేశ్ రాష్ట్రాలనుండి హాజరైన గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఎ అధికారులకు స్వాగతంపలికారు. ఐటీడీఏల ప్రస్తుత పరిస్థితి, వాటి బలోపేతం, విభిన్న రాష్ట్రాలలో అమలు అవుతున్న విధానాలలో తేడాలు, నిధుల వినియోగ విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఐటీడీఏల ద్వారా విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని భావించారు. గిరిజన ప్రాంతాలలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువతకు శిక్షణ, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా యువతకు శిక్షణ అందించడం పై చర్చ జరిగింది. గిరిజన హక్కుల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, భూమి సమస్యల పరిష్కారం, వలసల నియంత్రణ వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. గిరిజన విద్యా అభివృద్ధిలో భాగంగా స్థానిక భాషలలో ప్రాథమిక విద్య, కెరీర్ గైడెన్స్, మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో 100శాతం ఎస్సెస్సీ ఫలితాలు సాధించిన ఉత్తమ పద్ధతులను ఇతర ప్రాంతాలకు విస్తరించాలని నిర్ణయించారు. అంతేకాక, గిరిజన సహకార సంస్థల ద్వారా పెట్రోల్ బంకులు, ఎల్పీజీ, విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాల ఏర్పాటు, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా జీవనోపాధి కార్యక్రమాల అభివృద్ధిపై చర్చించారు.

## సోనాలలో పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవం



**సోనాల, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవంలో స్థానిక నాయకులు యల్ల సుధీర్ రెడ్డి, గుడాల అనీష్, మహేష్, కసిరే పోతన్న, అమృత్ పాటిల్, శంకర్, ప్రశాంత్, చంద్రకాంత్, శ్రీనివాస్, ప్రవీణ్, రామాయి సదానందం మరియు సొసైటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి ఘనంగా నిర్వహణ



**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, బీసీ సంఘాల నాయకత్వంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ, విద్యను జీవిత లక్ష్యంగా మలుచుకున్న పూలే గారు జ్ఞానం కొందరి గుత్తాధిపత్యం కాదని, అది సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందాలని భావించిన మహనీయుడని కొనియాడారు. అక్షరాస్యత అందని ద్రాక్షగా ఉన్న కాలంలోనే బాలికల విద్యకు శ్రీకారం చుట్టి, వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. నైతిక స్థైర్యం, సత్యాన్వేషణ, సామాజిక శ్రేయస్సు పట్ల అంకితభావం కలగలసిన ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు.సామాజిక సమానత్వం కోసం తుది శ్వాస వరకు కృషి చేసిన గొప్ప యోధుడు పూలే అని కొనియాడిన వారు, ఆయన ఆశయ సాధన కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగన్నతో పాటు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు, బీసీ సంఘాల నాయకులు మదరబోయిన మల్లేష్, మోతుకూరి రాంబాబు, ఇందూరి రామన్న, దోరిశెట్టి పోశయ్య, పోతురాజుల చంద్రయ్య, రసకట్ల రాజయ్య, ఎల్. రమేష్ లాల్, పులి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో "జోహార్ మహాత్మా జ్యోతిబా పూలే", "అమర్ హై మహాత్మా జ్యోతిబా పూలే అమర్ హై" అంటూ నినాదాలు చేశారు.

## జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయం

**– జిల్లా బీజేపీ అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల, 11 ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రముఖ సామాజిక సంస్కర్త, కుల వివక్ష వ్యతిరేక పోరాట యోధుడు జ్యోతిబా పూలే గారి సేవలు సమాజానికి చిరస్మరణీయమని అన్నారు. విద్య, మహిళా సాధికారత, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి కుల నిర్మూలన కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. విద్యే సామాజిక సమానత్వానికి మార్గమని నమ్మి, తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి స్త్రీ విద్యాభివృద్ధికి పాఠశాలలు స్థాపించారని గుర్తుచేశారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని చెప్పారు. వితంతువుల కోసం ప్రత్యేక గృహాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భారతదేశంలో బాలికల విద్యకు శ్రీకారం చుట్టిన మొదటి వారిలో జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు ఉన్నారని పేర్కొన్నారు. విద్య ద్వారా సామాజిక సంస్కరణలకు పునాది వేసినందుకు ఆయనకు "మహాత్మా" అనే బిరుదు లభించిందన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది పూలే గారి కృషి ఫలితమేనని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మంత్రి రామన్న, ఆఫీస్ సెక్రటరీ మల్లికార్జున్, గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజుకుమార్, జయరాం రావు, గోపతి రాజయ్య, అశోక్ వర్ధన్, బిద్దున మల్లేష్, రెడ్డిమల్ల అశోక్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**నేరడిగొండ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధర పొందాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచించారు. శనివారం నెరడిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నాఫెడ్, తెలంగాణ రాష్ట్ర మార్కుఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ కుమారి మరియు ప్రజామిత్ర శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకొని ఆర్థికంగా నష్టపోవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కేంద్రాల్లో పంటను విక్రయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ, వారికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించి, రైతులు తమ శనగలను ఈ కేంద్రాల్లో విక్రయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ సభ్యులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రల్ 11, (ప్రజాజ్యోతి) :**
నిర్మల్ జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొ న్నారు. కార్యక్రమం ప్రారంభంలో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆర్డీవో రత్న కళ్యాణి మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, డీఈవో భోజన్న, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరవలేనివి

**జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే**



**నేరడిగొండ, ఏప్రిల్ 11: ప్రజా జ్యోతి :** భారత దేశపు గొప్ప సామాజిక విప్లవకారుడు, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం పూలే జయంతి వేడుకలను నెరడిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

అణగారిన వర్గాల ఆశాజ్యోతి: సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, కుల వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పూలే తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. విద్యతోనే అభివృద్ధి: విద్య ఒక్కటే సామాజిక మార్పుకు ఆయుధమని నమ్మిన పూలే, మహిళల కోసం, పేదల కోసం పాఠశాలలను స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ విద్యావంతులై, సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పూలే అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## నిర్మల్‌లో ఘనంగా 'వారసత్వ సంబురాలు'





**– ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ పార్థసారథి హాజరు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 11, (ప్రజాజ్యోతి) :**
నిర్మల్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం 'వారసత్వ సంబురాలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, వైద్య వృత్తి, సంస్కృతి, సాంప్రదాయాలపై జిల్లా రచయితలు రచించిన పలు పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. జిల్లాలో రచయితలు విశేషంగా సాహిత్య సృష్టి చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా రచయితలు ముందుకు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం వైద్యులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా వైద్యులు, కార్యక్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా... బంబర గ్రామంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



### సామాజిక చైతన్యానికి నాంది

**కుమురం భీం జిల్లా ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి క్రైమ్ రిపోర్టర్ :** వాంకిడి మండలంలోని బంబర గ్రామ పంచాయతీలో మహనీయుడు జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. సమానత్వం, విద్యా ప్రాధాన్యత కోసం జీవితాంతం పోరాడిన పూలే గారి స్ఫూర్తితో గ్రామ ప్రజలు ఒక్కటై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ బంబర ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఉదయం నుంచే గ్రామంలో యువత, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుని ఐక్యతను ప్రతిబింబించింది.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ... జ్యోతిబా పూలే గారి ఆలోచనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**కార్యక్రమానికి డికొండ మహేష్, ఎక్స్ ఉపసర్పంచ్ :** ప్రకాష్ బోయిరే ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ విద్య ద్వారానే నిజమైన విముక్తి సాధ్యమని, పూలే గారి ఆశయాలను ప్రతి గ్రామంలో అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వేడుకల్లో మంగ్రే తిరుపతి, తెలివాడ కమిటీ సభ్యుడు జాడి సంతోష్ ఉప సర్పంచ్

కనపర్తి రామకృష్ణ, జాడి శ్రీరామ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ--- కులభేదం లేకుండా అందరూ కలిసి ఇలాంటి మహానుభావుల జయంతులను జరుపుకోవాలని, సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలని సూచించారు.

ప్రత్యేకంగా "కులభేదం లేకుండా అందరూ కలిసి జ్యోతిబా పూలే జయంతి వేడుకలను జరుపుకోవాలి, ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొనాలి" అనే సందేశం కార్యక్రమం అంతటా ప్రతిధ్వనించింది.

విద్యార్థులు పూలే గారి జీవితంపై ప్రసంగాలు, నినాదాలు చేయడంతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచాయి. మొత్తంగా, బంబర గ్రామంలో నిర్వహించిన ఈ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు సమానత్వం, ఐక్యత, విద్యా ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలిచాయి.

## జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన ఏకారి లిఖిత



**శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్**



**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ (అరుణక్కనగర్) కు చెందిన ఏకారి లిఖిత ఇటీవల వెలువడిన జూనియర్ సివిల్ జడ్జిల నియామక ఫలితాల్లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ శనివారం వారి నివాసానికి వెళ్ళి, శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే చిన్నారుల ఆరోగ్య వికాసం

**– సర్పంచ్ సెడ్మకి సుజాత**



**నేరడిగొండ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకమని గ్రామ సర్పంచ్ సెడ్మకి సుజాత గంగాధర్ అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, దీనివల్ల భవిష్యత్తులో వారు దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు మరియు చిన్నారులకు అందిస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ మాడవి గోదావరి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యాబోధనతో పాటు, నాణ్యమైన భోజనం మరియు పాలు, గుడ్లు అందిస్తున్నట్లు వివరించారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వ సందేశంతో ఖమనలో పూలే జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమన గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి 200వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల సమిష్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు వక్తలు పూలే గారి జీవితం, సమాజ సంస్కరణలో చేసిన సేవలు, మహిళా విద్యాభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. మాలి సంఘం నాయకులు గంగాధర్, ఆర్‌టీఐ కార్యకర్త,అరుణ్ తిరుపతి ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే ఆశయాలను కొనియాడారు. గ్రామ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి విలువలను ఆచరణలో పెట్టాలని గ్రామస్తులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సెండే వినేష్, సాధు నాందేవ్ లక్ష్మిమణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**జన్నారం, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను శనివారం రోజున జన్నారం మండల అంబేద్కర్ సంఘం మరియు అఖిల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు నిరంతరం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలే భారతీయ సామాజిక కార్యకర్త, రచయిత, తత్వవేత్త మరియు భారతదేశంలో కుల వ్యవస్థ వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు భరత్ కుమార్,బోర్లకుంట ప్రభుదాస్,దాముక కరుణాకర్, దుమల్ల రమేష్, ప్రభుదాస్, అఖిల విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, గురువయ్య,వెంకటేష్, రామ చంద్రం, కోదూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

గద్వాల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): సామాజిక విప్లవకారుడు,సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఎస్పీ శంకర్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన






మాట్లాడుతూ,సమాజంలో కుల,వర్గ,లింగ అసమానతలను నిర్మూలించేందుకు పూలే చేసిన పోరాటం అపూర్వమని కొనియాడారు.మహిళా విద్యకు పునాది వేసిన మహోన్నత నాయకుడిగా,అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా ఆయనను స్మరించుకున్నారు.పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు కావాలని, ముఖ్యంగా యువత ఆయన స్ఫూర్తిని గ్రహించి సమానత్వం,న్యాయం,విద్యా ప్రాముఖ్యతలను జీవితంలో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు.సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి,వివక్షలకు తావులేని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొని మహాత్మా పూలే సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సంకల్పించారు.

## స్త్రీ విద్యకు పునాది వేసిన మహనీయుడు ఫూలే

- అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతర కృషి: అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని శనివారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్య





నాయక్ పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. పూలే సమానత్వం, మహిళా విద్య, అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అపూర్వమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ ఖాన్, డీపీ ఆర్ఓ సీతారాం, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు శరవంద, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

- జీజీహెచ్‌లో ఎడిక్షన్ ట్రీట్మెంట్ వార్డు ప్రారంభం

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): యువత మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా భవిష్యత్తుపై దృష్టి సారించి




చదువులో రాణించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖీమ్య నాయక్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యాంటీ డ్రగ్స్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసిన ఎడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ వార్డును ఖీమ్య నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు నిర్మాణకర్తలని పేర్కొన్నారు. డ్రగ్స్ వలన శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసిక వికాసం కూడా దెబ్బతింటుందని, దీని వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత అని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా వ్యసనానికి లోనైతే వారిని ప్రేమతో మార్గనిర్దేశం చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, సూపరింటెండెంట్ అరుణకుమారి, ఈగల్ విభాగం డిఎస్పీ హరిచంద్ర రెడ్డి, వైద్య విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌లో మొబైల్ నంబర్ అప్డేట్ తప్పనిసరి

- ఖరీఫ్ 2026 సీజన్‌కు ముందే రైతులకు కీలక సూచనలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో ): రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు "యూరియా బుకింగ్ యాప్" ద్వారా యూరియా పంపిణీ కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ శాఖ తెలిపింది. గత యాసంగి 2025 సీజన్‌లో జిల్లాలో 90,271 మంది రైతులు ఈ యాప్ ద్వారా 4,28,036 యూరియా బస్తాలను కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. రాబోయే ఖరీఫ్ 2026 సీజన్‌లో కూడా ఇదే విధంగా యూరియా పంపిణీ కొనసాగించనున్న నేపథ్యంలో, రైతులు తమ మొబైల్ నంబర్‌ను అప్డేట్ చేసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. మొబైల్ నంబర్ మార్పు అవసరమున్న రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి అప్డేట్ చేసుకోవచ్చని సూచించారు. జిల్లాలోని అన్ని ఏ డి ఎ లు, ఏం ఓ ఏ లు మరియు ఏ ఈ ఓ లు విస్తృత ప్రచారం నిర్వహించి, ఏప్రిల్ 20, 2026లోపు తమ పరిధిలోని రైతుల మొబైల్ నంబర్లు అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే, ప్రస్తుత మొబైల్ నంబర్ యాప్‌లో నమోదు అయి ఉండటం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. మొబైల్ నంబర్ అప్డేషన్‌కు చివరి తేదీగా ఏప్రిల్ 20, 2026 నిర్ణయించబడినందున, జిల్లాలోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ నంబర్లను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ కోరారు.



## పూలే ఆశయాలే సమసమాజానికి మార్గం

- జిల్లా కేంద్రంలో ఘనంగా జ్యోతిబా ఫూలే జయంతి వేడుకలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమత కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా, కుల నిర్మూలన ఉద్యమానికి బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడిగా ఆయనను కొనియాడారు. పూలే చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేయర్ గుమ్మాల మమత మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, లింగవివక్ష నిర్మూలనకు మరియు మహిళల విద్యాభివృద్ధికి పూలే చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటికీ సమాజంలో కుల వివక్ష, లింగ వివక్ష ఉన్నాయని, వాటిని నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. పూలే కలలుగన్న సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, బి.సి కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మత్తు నివారణపై మహబూబ్‌నగర్‌లో అవగాహన ర్యాలీ

- "ఔషధ నియంత్రణ బలోపేత దినోత్సవం" సందేశంతో విస్తృత ప్రచారం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన (డీసీఏ) శాఖ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీకి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పి డి.జానకితో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం క్లాక్ టవర్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. "ఔషధ నియంత్రణ బలోపేత దినోత్సవం" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు నాణ్యమైన ఔషధాల వినియోగం, అలవాటు కలిగించే మందుల దుర్వినియోగం నివారణ, సురక్షితమైన ఔషధాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే మాదకద్రవ్యాల వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేశారు. ర్యాలీలో పోలీస్ శాఖ ఈగల్ టీమ్ అధికారులు, ఔషధ నియంత్రణ శాఖ సిబ్బంది, కెమిస్టులు, మెడికల్ మరియు ఫార్మసీ కళాశాలల విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ మత్తు పదార్థాల వినియోగం, మాదకద్రవ్యాల వ్యసనం, వాటి దుష్ప్రభావాలు, అలాగే యాంటీబయాటిక్స్ అధిక వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తదుపరి తెలంగాణ చౌరస్తా సమీపంలోని శివం కన్వెన్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రీజియనల్ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ కుమార్, వన్ టౌన్ సీఐ అప్పయ్య, టూ టౌన్ సీఐ ఇజాజ్ అహ్మద్, అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకలు

- చదువు లేకపోతే జ్ఞానం ఉండదు
- నీటి లేకపోతే అభివృద్ధి ఉండదు
- ప్రగతి లేకపోతే సంపద ఉండదు
- నిజమైన విద్య వ్యక్తికే కాదు అతను చెప్పి ఉన్నవారికి

కొల్లాపూర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి జయంతి వేడుకలను పూలేవారసులు,మహారాష్ట్ర రాష్ట్రం లోని సతార జిల్లాలో 1827వ సంవత్సరం ఏప్రిల్ 11వ తేది రోజు జ్యోతిరావు పూలే గారు వెనుకబడిన కులం బీసీ మాలి కులంలో జన్మించారు జ్యోతిరావు గారు పూలు అమ్మినందుకు జ్యోతిరావు పూలే అని అన్నారు జ్యోతిరావు పూలే ను జ్యోతిబా పూలే అని కూడా అంటారు. జ్యోతిరావు పూలే గారి తల్లి ఆయన చిన్నగా ఉన్నప్పుడే మరణించింది మరాఠీ ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు ఆతరువాత విద్యను మానేసి తన తండ్రికి వ్యవసాయంలో సహాయం చేశాడు ఒక ఉపాధ్యాయుడు జ్యోతిరావు పూలే తెలివి తేటలను గమనించి విద్యను నేర్పించాలని తన తండ్రితో అన్నాడు తన తండ్రి జ్యోతిరావు పూలే గారిని విద్యను కొనసాగించి విద్యావంతునిగా చేశారు..
మహాత్మా జ్యోతిరావు పూలే గారు సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు, బాల్యవివాహాలను నిర్మూలించారు, సతీసహగమనం నిర్మూలించి, వితంతువులకు పునర్ వివాహం చేసుకునే విధంగా చేశారు. బడుగు, బలహీన, అణగారిన ప్రజలకు విద్యను నేర్పించాలని నిరంతరం కృషి చేశారు జ్యోతిరావు పూలే గారికి 13 సంవత్సరాలు వయసు ఉన్నప్పుడు 9 సంవత్సరాలు వయసు ఉన్న సావిత్రీబాయి తో బాల్యవివాహం జరిగింది కావున నిరక్షరాస్యురాలు అయిన సావిత్రీబాయి పూలే గారికి అక్షరాలు నేర్పించి విద్యావంతురాలుగా తీర్చిదిద్దారు. ప్రత్యేకంగా అణగారిన, దళిత మహిళలకు విద్యను నేర్పించాలని పట్టుదలతో, ఆకాంక్షతో 1848వ సంవత్సరంలో మహారాష్ట్ర రాష్ట్రం లోని పూణే పట్టణంలో మొట్టమొదటి తొలి మహిళా పాఠశాలను ప్రారంభించారు తన సతీమణి సావిత్రీబాయి పూలే గారిని యావత్ భారతదేశంలోనే మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత మహాత్మా జ్యోతిరావు పూలే గారిది బడుగు, బలహీన, అణగారిన మహిళల కోసం యావత్ బలహీన ప్రజల కోసం ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యావంతులుగా తీర్చిదిద్దిన గొప్ప మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారు.
మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి సందర్భంగా శనివారం రోజు స్మరించుకుంటూ ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను.
కార్యక్రమంలో. ఎంఆర్పిఎస్ జాతీయ నాయకుడు మందా నరసింహ మాదిగ. నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు బోరెల్లి సంగెం మాదిగ. బి.ఎస్.పి. నాయకులు జిల్లా. తాలూకా. మండల. నాయకులు. ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

- డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పిలుపు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో): భావి భారత తరాలకు విద్యా వెలుగులు ప్రసరించిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సంజీవ్ ముదిరాజ్ సహా పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక పద్మావతి కాలనీలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే



విద్యాభివృద్ధి కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. అంటరానితనం నిర్మూలన, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం, మహిళల విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అపారమని తెలిపారు. ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం విద్యావంతమవుతుందని నమ్మిన మహనీయుడు పూలే అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, డీసీసీ ఉపాధ్యక్షుడు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అధికార ప్రతినిధి కంచిమి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, నాయకులు సుభాష్ ఖత్రి, గంజి ఆంజనేయులు, గోనెల శ్రీనివాసులు, పీర్ సాదిక్, రవికుమార్, ఎండి తాహెర్, ఉమేర్ కొత్వాల్, బండి మల్లేష్, చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్ర కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి:సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

మల్దకల్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామం లోని ప్రధాన రహదారిపై గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి గ్రామ పంచాయతి అధ్వర్యంలో చలివేంద్రం,రాగి జావా కేంద్రం ఏర్పాటు చేసి శనివారం సర్పంచ్ చేతులమీదుగా ప్రారంభించారు.ఈ



సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ,గద్వాల అయిజ ప్రధాన రహదారి వెంట నిత్యం ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా చలివేంద్రం,రాగి జావా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,గ్రామస్థులు,సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు,ప్రజలు ఉన్నారు.

## మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన బసు హనుమంతు నాయుడు

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 11: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానికంగా మహనీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసు హనుమంతు నాయుడు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.విద్య, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, ఆతుకూరి రెహమాన్,బీచుపల్లి, కౌన్సిలర్ దుబ్బన్న,గువ్వల గోపాల్, చిత్తరికిరణ్,నరసింహులు,మోహన్ యాదవ్,కమ్మరి రాము,గంజిపేట రాజు,రంజిత్,కురువ పల్లయ్య, వెంకటేష్,మద్దిలేటి,శ్రీరాములు,కంగారు తిమ్మప్ప,డ్యామ్ శ్రీను, అప్సర్,వీరేష్ గౌడ్,ముని మౌర్య,రాము,గోనుపాడు మాలిక్,వెంకటేష్, రాముడు,అంజి,కృష్ణ,రాజేష్,రవి,మహేష్, మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో తిరగని ఫ్యాన్లు...

చిన్నంబావిలో ప్రయాణికుల నానా ఇబ్బందులు
40° ఎండల్లో ఆర్టీసీ స్టాండ్‌లో ఉక్కపోత లేక అల్లాడుతున్న ప్రయాణికులు

చిన్నంబావి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ప్లాట్ ఫామ్ లో దగ్గర ప్రయాణికులు రద్దీగా ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో ఫ్యాన్లు తిరగకుండా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యారు చిన్నంబావి ఆర్టీసీ బస్సు సెంటర్ ఉన్న ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని చిన్నంబావి ఆర్టీసీ ప్రాంగణంలో ప్రయాణికులు ఆర్టీసీ అధికారులపై మండిపడుతున్నారు. దయచేసి ఆర్టీసీ డీఎం స్పందించాలని స్పందించి ఫ్యాన్లను తిరిగే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు ప్రయాణికులు కోరారు



## సమ సమాజ స్థాపనలో స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిబా పూలే..

**– డా. పగడాల కాళీ ప్రసాద్ రావు..**





**పరకాల ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల విలీన గ్రామం రాజీపేటలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడారు.. 11 ఏప్రిల్ 1827లో మహారాష్ట్ర లోని పూణేలో జన్మించిన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళల విద్య కోసం కృషి చేశారు. 1873లో కుల నిర్మూలన కోసం ఆయన ఈ సమాజాన్ని స్థాపించారు. సామాజిక సేవలకు గుర్తింపుగా, 1888లో విఠల్‌రావు కృష్ణజీ వాండేకర్ ఆయనకు 'మహాత్మా' అనే బిరుదును ప్రదానం చేశారు. ఈ క్రమంలో బిజెపి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయకుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య, దంచనాదుల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరాచారి, వేముల ఆంజనేయులు సదారాణి, మెంతుల సురేష్, దుబాసి కృష్ణ ప్రసాద్, ముత్యాల దేవేందర్, ధర్ముల దేవేందర్, సాదా మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**– సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**



**వర్ధన్నపేటఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అణగారిన వర్గాలు మరియు మహిళల విద్యా అభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారిగా బాలికల కోసం పాఠశాలలను స్థాపించి, విద్య ద్వారా సమాజంలో ఉన్న కుల వివక్ష, సామాజిక దోపిడీ, మూఢనమ్మకాలను తొలగించేందుకు ఆయన కృషి చేశారని అన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ఎదిరించి సామాజిక సమానత్వం కోసం పోరాడిన తొలి తరం సామాజిక విప్లవకారుడు పూలే అని కొనియాడారు. అలాగే, వితంతువుల సంక్షేమం కోసం బాలహత్య నిరోధక గృహాలను ఏర్పాటు చేయడం, 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజ్‌ను స్థాపించడం ద్వారా సమాజ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు అని వివరించారు. పూలే ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు దుగ్గాల వాసుదేవరావు, బిర్రు సబిత చంద్రయ్య, ముత్యం రేణుక స్వామి, ఎలబోయిన సదానందం, మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు మొహమ్మద్ జాఫర్ మియా, శ్రీపాది శ్రీనివాస్, తాటికాయల సురేష్, బిర్రు ఎల్లయ్య, జనపరెడ్డి రవీందర్ రెడ్డి, వడ్డే నారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడీ బాటతోనే ఆరోగ్యవంతమైన తెలంగాణ

- జంక్ ఫుడ్‌కు స్వస్తి చెప్తూ ఇంటి వంటకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం
- పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** అమ్మ మాట – అంగన్వాడీ బాటతోనే ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించడం జరుగుతుందని,జంక్ ఫుడ్‌కు స్వస్తి చెప్తూ ఇంటి వంటకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం మంత్రి సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని ఐలవ్ ములుగు థీమ్ వద్ద పోషణ్ పక్వాడ కార్యక్రమం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ములుగు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్,పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించి పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా ఐసిడిఎస్ విభాగం ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా(పోషకాహార మాసోత్సవం)వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు 15 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.పోషకాహార లోపంపై మనం భుజించే ఆహారంలో పోషక విలువలు తగ్గడం,కల్తీ ఆహారం,జంక్ ఫుడ్ తినడం అలవాట్ల వల్ల చిన్న వయసులోనే పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని,బయట దొరికే జంక్ ఫుడ్ పిల్లలకు విషంతో సమానమని, తల్లులు తమ చేతులతో వండిన నాణ్యమైన ఆహారాన్నే పిల్లలకు అందించాలని కోరారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు రోడ్ల మీద దొరికే ఆహారాన్ని కాకుండా,ఎలాంటి పురుగు మందులు లేని,కల్తీ లేని పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల తల్లితో పాటు బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.పిల్లలకు చిన్న వయసులోనే సెల్ ఫోన్లు అలవాటు చేయడం వల్ల వారి కంటి చూపు దెబ్బతినడమే కాకుండా, మానసిక వికాసం కుంటు పడుతుందని,తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.అమ్మ మాట – అంగన్వాడీ బాట అనే నినాదంతో ప్రతి అంగన్ వాడీ సెంటర్ ద్వారా నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసిడిఎస్ డిపార్ట్‌మెంట్ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా నిత్యం వివిధ సుదూర ప్రాంతాల నుండి కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చడం కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద, ప్రయాణికుల దృష్ట్యా పాత బస్టాండ్ ఆవరణలో చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వృద్ధులు చిన్నపిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరం మేరకే నీటిని వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ,వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా,డిడబ్ల్యుఓ ప్రేమలత, సిడిపిఓ శిరీష,మున్సిపల్ కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకం..





### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..

**హనుమకొండ, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి) :** ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకమని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, శనివారం హనుమకొండ కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఔషధ పరిశీలకుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి హాజరయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, ఈగల్ బృందం పరిశీలకుడు రవీందర్ పాల్గొన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మానవ శరీరం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మోతాదు ప్రకారం, డాక్టర్ సూచనల ప్రకారం మాత్రమే ఔషధాలు వాడాలని అన్నారు. సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్ వాడకూడదని, దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏర్పడి భవిష్యత్తులో మందులు పనిచేయని స్థితి వస్తుందని నకిలీ మందుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మందుల నాణ్యతను తనిఖీ చేయడానికి ప్యాకింగ్‌పై ఉన్న QR కోడ్ లను స్కాన్ చేయాలని సూచించారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్: 1800-599-6969 కు సమాచారం ఇవ్వాలని కోరారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వీటి సరఫరా విక్రయాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. తెలంగాణ ఈగల్ బృందం ప్రతినిధులు మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు ఇతర దురాలవాట్లపై ప్రజలకు చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఔషధాల సరైన వినియోగం, నిబంధనల పాటింపు మరియు ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యజమానులు, ఫార్మసిస్టులు మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం

- నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రధాన లక్ష్యం
- ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ
- ప్రజావాణి సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ
- సులభంగా ఈ-ఆఫీసు నిర్వహణ, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- పారదర్శకంగా అవుట్ సోర్స్ నియామకాలు, ఇటు ఆకస్మిక తనిఖీలు - అటు నిరంతర సమీక్షలు
- జనగామ జిల్లా అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక శైలి






**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనదైన ముద్రను స్పష్టంగా చూపిస్తున్నారు. పరిపాలనలో పారదర్శకత, సమన్వయం, మానవీయ దృక్పథం కలగలిపి ప్రజలకు చేరువై సరైన పాలనను అందిస్తున్నారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు చేరువైన కలెక్టర్: ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ జిల్లా పరిపాలనలో ప్రజలకు నమ్మకాన్ని అందిస్తున్నారు. అర్జీదారుల సౌకర్యార్థం కుర్చీని ఏర్పాటు చేసి, వారి వినతులను కలెక్టర్ తానే స్వయంగా స్వీకరిస్తూ, ఫిర్యాదులను విని, క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులను వెంటనే స్పందించేలా ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రతి అర్జీపై శ్రద్ధ చూపుతూ, వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. ఈ విధంగా సమస్యల పరిష్కారంలో కలెక్టర్ పారదర్శకత, సమయపాలన పాటించడంతో ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు నిజమైన భరోసాగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమయపాలనలో అందరినీ ఏకతాటికి తెచ్చిన కలెక్టర్ : జిల్లా పరిపాలనలో సమయపాలనకు కలెక్టర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. అధికారులు, ఉద్యోగులు సమయానికి విధులకు హాజరై, బాధ్యతాయుతంగా పనిచేయాలనే దిశగా పలు మార్గదర్శకాలను పక్కాగా (ఫేషియల్ అటెండెన్స్) అమలు చేశారు. వివిధ శాఖల కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ ల ఆలస్యాలను తగ్గించి, పనుల వేగాన్ని పెంచేలా చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని ఒకే తాటిపైకి తీసుకువచ్చి, సమన్వయంతో పనిచేసే వాతావరణాన్ని ఏర్పరచారు. సమయపాలనను ఖచ్చితంగా పాటించడం వల్ల ప్రజలకు సేవలు వేగంగా అందుతుండటం విశేషం, కలెక్టర్ తీసుకున్న ఈ చర్యలు జిల్లాలో క్రమశిక్షణ, సమర్థతకు కొత్త దిశను చూపుతున్నాయి. పారదర్శకంగా అవుట్సోర్సింగ్ పోస్టుల నియామకాలు : జిల్లాలోని వివిధ శాఖల ద్వారా అవుట్సోర్సింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో కలెక్టర్ పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో ఎటువంటి అనుమానాలకు, పొరపాట్లకు తావులేకుండా పరీక్షలు, ఇంటర్వ్యూలను నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నారు. అర్హతలు, మెరిట్ ఆధారంగా ఎంపిక జరిగేలా స్పష్టమైన విధానాలను అమలు చేస్తూ, ప్రతి దశలో పారదర్శకతను తప్పనిసరిగా పాటిస్తున్నారు. కలెక్టర్ చేపట్టే ఈ చర్యల వల్ల అర్హత గల నిరుద్యోగుల్లో నమ్మకం పెరిగి, నియామక ప్రక్రియపై విశ్వాసం బలపడుతోంది. అలాగే అవుట్సోర్సింగ్ నియామకాల్లో నిజాయితీ, నిబద్ధతతో కూడిన ఈ విధానంతో జిల్లా పరిపాలనలో సానుకూల మార్పులకు దారితీస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. మైనింగ్‌పై కలెక్టర్ ఉక్కుపాదం : జిల్లాలో అక్రమ మైనింగ్‌పై కలెక్టర్ ఉక్కుపాదం మోపుతున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న తవ్వకాలను అరికట్టేందుకు నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, కఠిన చర్యలు తీసుకుంటూ, ఆంక్షలు విధిస్తున్నారు. మైనింగ్ అధికారులను అప్రమత్తం చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ ఆదాయం కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, మైనింగ్ కార్యకలాపాలు నియమ నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. మైనింగ్ వంటి కీలక రంగాల్లో అక్రమాలపై కట్టడి కోసం కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. దీంతో జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. అక్రమ తవ్వకాలు, అక్రమ ఇసుక తరలింపుపై కలెక్టర్ కట్టుదిట్ట చర్యలు : జిల్లాలో అక్రమ ఇసుక, గ్రావెల్ తవ్వకాలపై కలెక్టర్ ఉక్కుపాదం మోపుతున్నారు. తహసీల్దార్లు ఇచ్చే మాన్యువల్ కూపన్లను పూర్తిగా రద్దు చేసి, అన్ని అనుమతులను ఆన్‌లైన్ విధానంలోకి మార్చారు. జిల్లా స్థాయిలో పది మందితో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి కట్టుదిట్టంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇసుక తరలింపుకు సంబంధించి అనుమతి లేకుండా ఎలాంటి తవ్వకాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటూ, కలెక్టరేట్ నుంచి మాత్రమే అనుమతి పొందేలా, మైనింగ్ లీజు ఏరియాల బయట తవ్వకాలు జరగకుండా కఠినంగా ఆంక్షలు అమలు చేస్తున్నారు. అక్రమ రవాణా చేసే వాహనాలను, అక్రమ తవ్వకాలు చేసే మిషన్ లు జిల్లాలో ఎక్కడ కనపడినా కూడా సీజ్ చేసి, మేజిస్ట్రేట్ విధుల ద్వారా పెనాల్టీలు విధిస్తూ, వాల్టా చట్టం కింద కేసులు కూడా నమోదు చేస్తున్నారు. కలెక్టర్ తీసుకునే ఈ చర్యల వల్ల జిల్లాలో అక్రమ తవ్వకాలు, అక్రమ ఇసుక రవాణా గణనీయంగా తగ్గి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా దోహదపడుతోంది.

**విద్య, వైద్య రంగాల్లో ఆకస్మిక తనిఖీలు – కలెక్టర్ తనదైన ముద్ర :** జిల్లాలో విద్య, వైద్య రంగాల మెరుగుదల కోసం కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పాఠశాలలు, ఆసుపత్రుల్లో ఉదయం 8 గంటలకే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, సేవల నాణ్యతను పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు సరైన బోధన, మధ్యాహ్న భోజనం, పది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచే విధంగా ప్రోత్సహిస్తూ, ఉపాధ్యాయులకు సూచనలు చేస్తూ, తానే స్వయంగా విద్యార్థులకు సులభ పద్ధతులచే బోధనలు చేస్తూ, అలాగే ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన చికిత్స అందుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలిస్తున్నారు. తనిఖీల సందర్భంగా లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. ప్రతి రోజూ కలెక్టర్ ఉదయాన్నే ఆకస్మిక తనిఖీలు చేపట్టడం వల్ల ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది, అలాగే ప్రతి ఆసుపత్రిలోని అధికారులు, వారి సిబ్బంది సమయానుకూలంగా హాజరవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య, అదే విధంగా రోగులకు మెరుగైన వైద్యం సకాలంలో అందుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని గర్భిణీలకు ప్రసవాలు జరిగేలా ఎప్పటికప్పుడు వైద్య శాఖ అధికారులతో సమీక్షలు చేస్తూ, పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. ఈ విధంగా తనదైన శైలిలో క్రమశిక్షణ, బాధ్యతను పెంపొందిస్తూ కలెక్టర్ జిల్లా అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. అంగన్వాడీల బలోపేతంలో కలెక్టర్ కృషి : జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి, టీచర్లు, ఆయాల పనితీరును పర్యవేక్షిస్తూ, సేవల నాణ్యతను పెంచుతున్నారు. పిల్లల హాజరు, పోషణ స్థితి, ఆరోగ్య పరీక్షలు, చిన్నారుల ఆరోగ్యంపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి, పిల్లలు సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండే వాతావరణాన్ని కల్పిస్తున్నారు. పోషకాహార పంపిణీని క్రమబద్ధీకరించి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షిస్తున్నారు. అదే విధంగా ఆరోగ్య శాఖతో సమన్వయం చేసి సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ చర్యల వల్ల అంగన్వాడీ సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగి, చిన్నారుల సమగ్ర అభివృద్ధి, తల్లుల ఆరోగ్య పరిరక్షణకు చాలా కృషి చేస్తున్నారు.

**ఈ - ఆఫీసు విధానంతో కాగితరహిత పరిపాలనకు కలెక్టర్ శ్రీకారం :** జిల్లాలో పరిపాలనను ఆధునీకరించేందుకు కలెక్టర్ ఈ-ఆఫీసు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఫైళ్ల నిర్వహణను డిజిటల్ విధానంలోకి మార్చి, పేపర్‌లెస్ పరిపాలనకు శ్రీకారం చుట్టారు. ఈ విధానంతో పనుల వేగం పెరగడంతో పాటు పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం మెరుగుపడుతోంది. అధికారులు, ఉద్యోగులు సులభంగా ఫైళ్లను ట్రాక్ చేయగలుగుతూ నిర్ణయాల ప్రక్రియ వేగవంతమవుతోంది. సాంకేతికతను వినియోగిస్తూ పరిపాలనలో మార్పులు తీసుకువస్తున్న కలెక్టర్ సమర్థవంతమైన సేవలందించడంలో కొత్త దిశను చూపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజల దగ్గరకు తీసుకువెళుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఆప్యాయంగా విని పరిష్కరించడంలో కలెక్టర్ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు తక్కువ సమయంలోనే తన పని తీరు ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని, జనగామ జిల్లా అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నారు.





## ఘనంగా 199వ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణంలో బహుజన మహనీయుల జయంతి వర్ధంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ పంబాల సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ చైర్మన్ అంబాల సుమన్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం విద్య ప్రాధాన్యం మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పూలే చూపించిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొంకూరి కార్తీక్, మేకల కిషన్, ముఖ్య సలహాదారు ఆరెపల్లి చంద్రమౌళి, మాజీ చైర్మన్ పాక రమేష్, ఎర్ర ప్రకాష్, ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు, అంబాల నాగేష్, అంబాల మల్లేష్, మారుపాక ప్రశాంత్, మాటూరి సందీప్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తికి చలివేంద్రం ప్రారంభం...



**పరకాల ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో దిండిగాల విజయ స్మారకార్థంగా వేసవి కాలంలో ప్రజలకు తాగు నీరు అందించేందుకు ఆమె భర్త దిండిగాల ఐలయ్య, కుమారుడు దిండిగాల సతీష్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ ముఖ్య అతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, మెర్గు శ్రీనివాస్, (అడ్వకేట్ ఏ ఈజీపీ, పరకాల కోర్టు), కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్, సుధమల్ల రమేష్, పలకుర్తి శ్రీను, దశరథం, పసుల రమేష్, గూడెల్లి సదానందం, గూడెల్లి రంజిత్, మంద నాగరాజు, వార్డు ప్రెసిడెంట్ సుధమల్ల రమేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



**పర్వతగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పెండ్యాల నర్సయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, మృతుడి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీదురు శంకర్ తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జనగాం వెంకటేశ్వర్లు, పుల్లూరి రజినీకాంత్ గౌడ్, బుద్దే పద్మ కుమారస్వామి, రంగు వెంకన్న గౌడ్, నాయకులు బొట్ల కనకరాజు, బొట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



**వర్ధన్నపేట ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట పట్టణంలోని 10వ డివిజన్‌కు చెందిన తుమ్మల కేతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 10వ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల అరుణ––శ్రీధర్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని నిత్యావసర సహాయంగా అందజేశారు. అనంతరం మాట్లాడిన కౌన్సిలర్ అరుణ––శ్రీధర్, డివిజన్ ప్రజల ఆశీర్వాదాలతో తాను గెలిచానని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, డివిజన్ అధ్యక్షుడు కొండేటి సంపత్, నాయకులు కంజర్ల మహేష్, పసునూరి క్రాంతి కుమార్, ఎర్ర శ్రావణ్, తుమ్మల శ్రీధర్, తుమ్మల సామేలు, డా. కుమారస్వామి, తుమ్మల కుమార్, కోట సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

గరిడేపల్లి,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మార్గమధ్యంలో చెట్టు కింద నిలబడి ఉన్న రామచందర్ అనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను గమనించిన ఆయన, స్వయంగా వెళ్లి అతని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రామచందర్ తన ఇద్దరు కుమారులకు స్కూల్ ఫీజులు చెల్లించలేకపోవడంతో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పరీక్షలకు అనుమతి



ఇవ్వలేదని వివరించాడు.విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన వీరయ్య, సంబంధిత పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరించడమే కాకుండా స్వయంగా ఆర్థిక సహాయం అందించారు.వీరయ్య చేసిన సహాయానికి రామచందర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎల్లప్పుడూ ఆదుకుంటామని,వికలాంగుల కార్పొరేషన్ సేవలను మరింత మంది ప్రజలకు చేరువ చేస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ సహాయం అవసరమైనా తన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అలాగే రామచందర్ కుమారులు ప్రతిభావంతులని కొనియాడిన ఆయన, వారు ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రోత్సహిస్తూ అవసరమైతే మళ్లీ తనను సంప్రదించాలని సూచించారు.

## మహిళా చట్టసభ రిజర్వేషన్ల బిల్లులో రోస్టర్ విధానాన్ని అమలు చేయాలి

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు మిర్యాల శ్రీనివాస్ డిమాండ్

భువనగిరి,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) మహాత్మా జ్యోతిబా,పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే సతీమణి సావిత్రిబాయి పూలే ఆశయ సాధనలో,భాగంగా మహిళ చట్టసభలలో,33% ప్రవేశపెట్టనున్న కేంద్ర ప్రభుత్వం, మహిళలలో సామాజిక,న్యాయం చేసే విధంగా,రిజర్వేషన్లలలో అన్ని వర్గాలకు రోస్టర్ విధానాన్ని కల్పించే విధంగా రానున్న పార్లమెంట్ సెషన్ లో 33% మహిళా రోస్టర్ రిజర్వేషన్ విధానాన్ని మాత్రమే అంగీకార



ప్రయమని బి ఆర్ ఎస్ వీ రాష్ట్ర, ఉ పాధ్య క్షులు మిర్యాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.భారత దేశంలో శతాబ్ద కాలంగా అగ్రవర్ణాల ఆధిపత్యమే చలామణి అవు తున ్న, కార ణ ంగా అణగారిన బీసీ వర్గాలు అభివృద్ధి చెందలేక పోతున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు ఇకనైనా చట్టసభల్లో బీసీలకు50% రిజర్వేషన్ కేటాయించడం వల్లనే సరైన సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈమేరకు నేడు మహాత్మా పూలే జయంతి వేడుకకు విచ్చేసిన టువంటి కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గుజ్జ పవన్ కుమార్ రాళ్లబండి వనజ వెంకటాచారి , నమిల శివ,నల్లమాస రాజు గౌడ్ , మోహన్ వెంకటేష్ ,దేశ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

సమాజ మార్పుకు పూలే చేసిన కృషి చిరస్మరణీయం ఎస్,ఈ.రఘురాం

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నాగార్జునసాగర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి: సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి,విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ జెన్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ రఘురాం అన్నారు.శనివారం నందికొండమున్సిపాలిటీ పైలాన్ కాలనీలో నాగార్జునసాగర్



ప్రాజెక్ట్ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్,ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,జెన్కో స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో జెన్కో చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సూపర్డెంట్ ఇంజనీర్ రఘురాం ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్పీఎఫ్ ఆర్ఐ కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు.విద్య మరియు సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు.ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ ఏ ఎస్ఐలు పుల్లయ్య,సిబ్బంది,జన్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే: తాటికొండ సీతయ్య

విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన పూలే: బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నే పర్తి జ్ఞాన సుందర్

తుంగతుర్తి, ఏప్రిల్ 11, (ప్రజా జ్యోతి) బడుగు బలహీన ఆశాజ్యోతి మహాత్మ



జ్యోతిబాపూలే అని, విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయుడు జ్యోతిబాపూలే అని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నే పర్తి జ్ఞాన సుందర్ పేర్కొన్నారు.శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పూలమాలలు వేసే నివాళులర్పించగా, అన్నే పర్తి జ్ఞాన సుందర్ న్యాయవాదులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనించాలని పేర్కొన్నారు.

మహిళలు చదువుకుంటే వారి కుటుంబము బాగుంటుందని, సమాజం, దేశం బాగుంటుందని, అప్పటిలోనే స్త్రీ విద్య అవసరాన్ని గుర్తించి మహిళల కోసం ఓ ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతేకాకుండా ఆయన భార్య అయిన మాత సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి, వారిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయ రాలినిగా చేసిన



మహనీయుడని అన్నారు. ఈ భారతదేశంలో మహాత్మా అని ఇద్దరినీ అంటారని, ఒకరు మహాత్మా గాంధీ అయితే మరొకరు మహాత్మ జ్యోతిబా పూలే మాత్రమే అని అన్నారు. సామాజిక సంస్కరణలు, మానవ హక్కులు, సమ సమాజ స్థాపన, మహిళల విద్యాభివృద్ధికి నాంది పలికిన మహాత్ముడని అన్నారు.వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనపై ఉందని తెలిపారు. మహాత్మ జ్యోతిబా పూలే సామాజిక సంస్కరణల నాంది పలికి, సామాజిక అసమానతల మీద పోరాటం చేసి మహాత్మా అని పేరు పొందినటువంటి మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ తునికి సాయిలు, తడకమళ్ళ రవికుమార్ ,మట్టిపెల్లి వెంకట్,నాగమల్లు, బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వేణు రాజ్, న్యాయవాదులు వజీర్, అమిత్, రవి, రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, సమానత్వ పోరాట యోధుడు పూలే : ఎమ్మెల్యే మందుల సామెల్

ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

తుంగతుర్తి, ఏప్రిల్ 11,(ప్రజా జ్యోతి): సమాజంలో విద్యా విస్తరణకు, సమానత్వ సాధనకు పూలే చేసిన సేవలు అపారమని,ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్య కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు.మహనీయుడు జ్యోతి రావ్ పూలే జయంతి సందర్భంగా శనివారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జ్యోతిబా పూలే సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి అమూల్యమని కొనియాడారు. విద్య, సమానత్వం, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.పూలే ఆశయాల సాధనకు కృషి చేస్తూ, ప్రతి ఒక్కరూ పూలే చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వాన్ని స్థాపించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కూడా ఆయన ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న , తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, సంఘం సర్పంచ్ కలకోట్ల మల్లేష్,కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞాన సుందర్, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,పట్టణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,రేగటి రవి,



దాసరి శ్రీను,మాచర్ల అనిల్, గంగరాజు, చిలకల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో పాటు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతిబా పూలే కు నివాళులు అర్పించారు

## పూల ఆశయ సాధనకు కృషి చేయాలి

మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

ఘనంగా జ్యోతిరావు పులే జయంతి వేడుకలు

నిడమానూరు,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): పూల ఆశయ సాధనకు కృషి చేయాలని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.శనివారం నిడమానూరు మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ఆధ్వర్యంలో జ్యోతిరావు ఫులె జయంతి వేడుకలు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతిరావుపులే 200వ జయంతి జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నిడమానూరు సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మన్నెం శంకర్ ,మార్కెట్ సెక్రటరీ చందర్ రావు,మాజీ ఎంపీటీసీలు విశ్వనాధుల రాణి రమేష్, మధు, మాజీ సర్పంచ్లు కొండా శ్రీనివాస్ రెడ్డి ,మేరెడ్డి వెంకట రమణ, శేషరాజు నరేష్,కమ్మాల శ్రీను యాదవ్, లక్ష్మి నారాయణ ,మార్కెట్ సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

రాజకీయాలకు అతీతంగా పూలే జయంతిలో పాల్గొన్న అన్ని పార్టీల నేతలు

కోదాడ టౌన్,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): సామాజిక వేత్తగా, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు. పూలే జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి నిర్వహణ కమిటీ కన్వీనర్ పాలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, కుల సంఘాల నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు లు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మార్పు ,అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం మహిళోద్ధరణకు ఆయన చేసిన సేవలను స్మరించారు. పూలే ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ ప్రసాద్, ఏపూరి రాజు మాదిగ, చింతాబాబు మాదిగ, సైదా నాయక్, వాల్యా నాయక్, చైతన్య నాయక్,రాజు నాయక్, ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, సంగిశెట్టి గోపాల్, గుండు పంగు రమేష్, పిడతల శ్రీను, చింతలపాటి శ్రీను, కాంపాటి శ్రీను, బాగ్దాద్, పంది తిరపయ్య,



భాజాన్,మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు బి సి, ఎస్ సి, ఎస్ టి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ పాఠశాలల ప్రవేశ పరీక్ష 19న నిర్వహణ

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బి.నిర్మల

10వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్

నిడమానూరు, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) : తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 2026–27 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి – 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షలను ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు నిడమానూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బి. నిర్మల తెలిపారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల – మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి – 10వ తరగతి వరకు పరీక్షలు



మధ్యాహ్నం 2 – సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడతాయని వెల్లడించారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఈ నెల 10వ తేదీ నుండి అధికారిక వెబ్సైట్ telan-ganams.cgg.gov.in అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ నిడమానూరులోని తెలంగాణ మోడల్ పాఠశాలలో హాల్ టికెట్ చూపించి పరీక్షకు హాజరుకావాలని సూచించారు. పరీక్షలో మొత్తం 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయని, సమాధానాలను ఓయంఆర్ షీట్లపై గుర్తించాల్సి ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఎగ్జామ్ ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు, నీటి సీసా మాత్రమే అనుమతించబడతాయని,పరీక్షా కేంద్రంలోకి ఏ ఇతర వస్తువులు అనుమతి లేనందున విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలంటూ కోదాడ ఖమ్మం రహదారిపై ధర్నా

ధాన్యం కొనుగోళ్ల లో ప్రభుత్వం విఫలం

కోదాడ టౌన్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, రైతు



సంఘాల నాయకులు, రైతులు శనివారం తమ్మర వద్ద కోదాడ,ఖమ్మం రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతలు కోసి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి చాలా రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఒక పక్కన కమిషన్ ఏజెంట్లు,దళారులు, మిల్లర్లు రైతుల దగ్గర తక్కువ ధరకు అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రహదారిపై ధర్నా చేయడంతో ప్రయాణికులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ కార్యక్రమంలో



నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ, దొడ్డ వెంకటయ్య, రైతులు కమతం రాజేశ్వరరావు, వీరేపల్లి కృష్ణమూర్తి, బొమ్మ కంటి వీరబాబు, బైరాబోయిన వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.సర్పంచ్ రామచంద్రారెడ్డి

నాగారం ఏప్రిల్ 11ప్రజా జ్యోతి: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నాగారం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగూరి అంజి యాదవ్,వివికె కడియం విజయ, చిప్పలపల్లి అంజయ్య, సోమేశ్,హమాలీ సంఘం సభ్యులు సంజీవ,నాగేష్, లింగరాజు,సంతోష్,నరేష్,రైతులు కృష్ణయ్య, కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యా జ్యోతి "పూలే" జయంతి వేడుకలు





**మెండోరా:ఏప్రిల్ /11 (ప్రజా జ్యోతి):** సామాజిక సమానత్వానికి పునాది వేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బీసీ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న అసమానతలు, కులవ్యవస్థను నిర్మూలించేందుకు చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన నమ్మకాన్ని నేటి తరాలు ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యత ఇచ్చి, పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంస్కర్తగా పూలే నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెండోర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మహేందర్,శ్రీనివాస్, నాగరాజు, బెనర్జీ, బిసి సంఘ నాయకులు నారాయణ, రాజు, శంకర్,భూమేశ్వర్, సురేందర్, భూమయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి



**మెండోరా:ఏప్రిల్ /11 (ప్రజా జ్యోతి):** సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడు, విద్యా విప్లవానికి నాంది పలికిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు మెండోరా గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్, పంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా పూలే సేవలను స్మరించుకున్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్,శంకర్, కారోబార్ చిరంజీవి, కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మహేందర్, బెనర్జీ, శ్రీనివాస్, సదానంద్ తదితరులు పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.

# ఉప్లూర్‌లో జ్యోతి బాపూలే జయంతి



**కమ్మర్‌పల్లి ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సామాజిక విద్య విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలే 199వ వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ,ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ మాట్లాడుతూ భారతదేశ సామాజిక విద్య విప్లవకారుడు మహత్మ జ్యోతిభా పూలే అని పూలే వేసిన ప్రతి అడుగు తొలి అడుగే, పూలే ప్రతి కదలికా ఒక సామాజిక విప్లవమేబహుజనుల విద్య, ఉద్యోగాల, రిజర్వేషన్ల కోసం అంటారానితనం నిర్ములనకోసం పోరాడినా యోధుడు స్త్రీ విద్య కోసం తన జీవితనన్ని త్యాగం చేసి ప్రాపంచిక జ్ఞానాన్ని స్త్రీలకు నిరాకరించడమ ద్వారా పురుషుడు స్త్రీని అణగదొక్కి స్వార్థంతో తన ఇష్టానుసారంగా బానిసను చేసుకున్నరాని మొట్టమొదటిసారిగా బాలికల విద్యకై పాఠశాలను ప్రారంభంచిన వారికి అక్షరాలు నేర్పిన జ్ఞానయోధుడు మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాఘవేందర్, అంబెడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు న్యాయవాది సుంకరి విజయ్, ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జెల్లా సదానంద్ వార్డ్ సభ్యులు రాకెష్, సంతోష్, సాదుల్లా, రవి, యూత్ కాంగెస్ అధ్యక్షుడు నరేందర్,మారుపక నరేష్,ఎనేడ్ల ప్రసాద్, అరుణ్ ఆంజనేయులు, సల్మాన్, అనిల్, రాజేశ్వర, గౌడ్, ఉ బేద్, ఫారూఖ్, అశ్వపతి, అఖిలేష్, రవి తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీలో మహాత్మా జ్యోతిరావు
# పూలే 199వ జయంతి వేడుకలు



**మెండోరా:ఏప్రిల్/11 (ప్రజా జ్యోతి):** మెండోర మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ)లో జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినులు పూలే జీవిత విశేషాలపై ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేజీబీవీ ఎస్ఓ పద్మ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాలకు విద్యను అందించి సామాజిక సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడని తెలిపారు. మహిళా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, ప్రతి విద్యార్థిని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



## నాగపూర్‌లో మహాత్మా జ్యోతిరావు
# పూలే 199వ జయంతి వేడుకలు

**కమ్మర్‌పల్లి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** కమ్మర్‌పల్లి మండలలోని నాగపూర్ గ్రామ పంచాయతి ఆవరణలో జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి సర్పంచ్ కప్పదండీ అశోక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పూలే జీవిత విశేషాలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కే సంధ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# నాగపూర్ అంగన్వాడీలో అక్షర బ్యాసం



**కమ్మర్‌పల్లి ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం నాగపూర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం రోజున చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం,అన్న ప్రసన్న కార్యక్రమం ను సర్పంచ్ కంపదండి అశోక్ నిర్వహించరు. కార్యదర్శి కే సంధ్య,ఉప సర్పంచ్ పులివెందుల శశిధర్ సభ్యులు సుజాత, అంగన్వాడి టీచర్ భూలక్ష్మి, ఆశ వర్కర్లు పద్మ,శారద ఏ ఎన్ ఏం సహన అరుణ , సుభాష్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# హక్కుల కోసం పోరాటం

## - ఎస్సీ హోదా కోరుతున్న దళిత క్రైస్తవులు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 11** దళిత క్రైస్తవులకు అన్యాయం జరుగుతుంది ఆర్టికల్ 25 మత స్వేచ్ఛను అనచి వేసే విధంగా ఉంది సుప్రీంకోర్టు తీర్ నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లో పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోదళిత క్రైస్తవుల ఎస్సీ హోదా ఎస్సీ రిజర్వేషన్లపై సమావేశం దళిత క్రైస్తవుల విషయంలో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలో ఆర్టికల్ 25 మత స్వేచ్ఛ అను అణిచివేసే విధంగా ఉందని క్రైస్తవుల లో ఉన్నత వర్గాలు ఒక విధముగా ఉన్నవని దళితులకు నష్టం కలిగే విధంగా ఉందని తెలిపారు కులం వేరు మతం వేరు అనే కులం పుట్టుకతో వస్తుంది అని మతం నమ్మకమునకు సంబంధించింది మతం ఎప్పుడు అయినా మారుతారు కానీ కులం మాత్రం ఎప్పటికీ అలాగే ఉంటుంది క్రిస్టియన్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎవరూ లేరని బాల్కొండ నియోజకవర్గం అధ్యక్షులు పాస్టర్ ప్రభాకర్ అన్నారు దళిత క్రైస్తవులకు అండగా నిలిచిన మందకృష్ణ మాదిగ కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అలాగే విశారదన్ మహరాజ్ అలాగే ఐఏఎస్లు ఐపీఎస్లు ప్రముఖ న్యాయవాదులు దళిత క్రైస్తవులకు అండగా నిలుస్తూ వారు మాట్లాడుతున్నప్పుడు దళిత ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎందుకు మౌనంగా ఊకుంటా ఉన్నారని వారన్నారు కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో భీంగల్ మండల్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ సుధాకర్ గౌరవ అధ్యక్షులు పాస్టర్ సామ్యూల్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ ఫిలోమోన్ జెంట్ సెక్రెటరీ టైటాన్స్ పాస్టర్ సామ్యూల్ పాస్టర్ డానియల్ తదితరులు పాల్గొని కార్యక్రమంలో మాట్లాడారుఆర్టికల్ 341 కింద జారీ చేయబడిన 1950 నాటి రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వు, చారిత్రక అన్యాయం కారణంగా నిర్దిష్ట వర్గాలను రిజర్వేషన్ల కోసం గుర్తించింది. ప్రారంభంలో, ఇది షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) హోదాను హిందువులకు మాత్రమే పరిమితం చేసింది, తరువాత సిక్కులను (1956) మరియు బౌద్ధులను (1990) చేర్చడానికి సవరించబడింది. ఇది మతం మరియు భౌగోళిక ప్రాంతం ఆధారంగా ఎస్సీలను నిర్వచిస్తుంది.

**1950 ఉత్తర్వు యొక్క ముఖ్య వివరాలు:**

అధికారం: రాష్ట్ర గవర్నర్లు మరియు రాజప్రముఖ్‌లతో సంప్రదించి, భారత రాష్ట్రపతి ఆగస్టు 10, 1950న జారీ చేశారు. మూల మత నిబంధన (పేరా 3): ఎస్సీ హోదాను హిందూ మతాన్ని ఆచరించే వ్యక్తులకు మాత్రమే పరిమితం చేసింది.

**సవరణలు:**

1956: సిక్కు దళితులను చేర్చడానికి సవరించబడింది.
1990: బౌద్ధ దళితులను (నవ-బౌద్ధులను) చేర్చడానికి సవరించబడింది.మినహాయింపులు: ఇస్లాం లేదా క్రైస్తవ మతంలోకి మారిన దళితులను ఈ ఉత్తర్వులో చేర్చలేదు, ఇది కొనసాగుతున్న న్యాయపరమైన చర్చనీయాంశం.భౌగోళిక పరిమితి: కుల గుర్తింపు రాష్ట్రం మరియు ప్రాంతాన్ని బట్టి మారుతుంది (ఉదాహరణకు, మద్రాసు, పంజాబ్ మొదలైన వాటికి నిర్దిష్ట జాబితాలు). లక్ష్యం: విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు మరియు సామాజిక వివక్ష (అంటరానితనం) నుండి చట్టపరమైన రక్షణ వంటి సానుకూల చర్యల ప్రయోజనాలను అందించడం.

**మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్**

ఈ ఉత్తర్వు వివాదాస్పదమైనప్పటికీ, భారతదేశంలో దళితుల జీవితాన్ని మరియు రిజర్వేషన్ విధానాల అమలును తీర్చిదిద్దే ఒక ప్రాథమిక చట్టపరమైన పత్రంగా నిలిచి ఉంది.1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వు (రాజ్యాంగం ళిషెడ్యూల్డ్ కులాలురి ఉత్తర్వు, 1950) మొదట్లో షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) హోదాను---మరియు దానికి సంబంధించిన రిజర్వేషన్లను---ప్రత్యేకంగా హిందువులకు మాత్రమే పరిమితం చేసింది. ఈ ఉత్తర్వులోని 3వ పేరా, క్రైస్తవ మరియు ఇస్లాం మతాలలోకి మారిన దళితులను మినహాయించింది. కేవలం హిందూ, సిక్కు (1956లో చేర్చబడింది), లేదా బౌద్ధ (1990లో చేర్చబడింది) మతాలను అనుసరించేవారిని మాత్రమే ఎస్సీలుగా గుర్తించవచ్చని పేర్కొంది. 1950 ఉత్తర్వు మరియు దళిత క్రైస్తవులపై దాని ప్రభావం గురించిన కీలక వివరాలు:చట్టపరమైన బహిష్కరణ: దళిత క్రైస్తవులు మతం మారిన తర్వాత వారి చట్టపరమైన ఎస్సీ హోదాను కోల్పోతారు. దీనివల్ల వారు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ల ప్రయోజనాలను, అలాగే ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం కింద రక్షణను కూడా కోల్పోతారు.కొనసాగుతున్న న్యాయపరమైన సవాళ్లు: ఈ మినహాయింపు దళిత హిందువుల కంటే దళిత క్రైస్తవులను, ముస్లింలను భిన్నంగా చూస్తున్నందున ఇది రాజ్యాంగ విరుద్ధమని (ఆర్టికల్ 14, 15, మరియు 25లను ఉల్లంఘిస్తోందని) వాదిస్తూ దాఖలైన పలు పిటిషన్లను సుప్రీంకోర్టు ప్రస్తుతం విచారిస్తోంది.ప్రభుత్వ వైఖరి: దళిత మతమార్పిడులు ఎదుర్కొంటున్న సామాజిక-ఆర్థిక ప్రతికూలతలను దళిత హిందువులు ఎదుర్కొంటున్న వాటితో సమానం చేయలేమని కేంద్ర ప్రభుత్వం వాదించింది.కమిషన్ విచారణ: 2022లో నియమితులైన కేజీ బాలకృష్ణన్ విచారణ కమిషన్, క్రైస్తవ మరియు ఇస్లాం మతాలకు మారిన వారికి ఎస్సీ హోదాను విస్తరించాలా వద్దా అనే విషయాన్ని ప్రస్తుతం పరిశీలిస్తోంది.రంగనాథ్ మిశ్రా నివేదిక: కులం అనేది మతమార్పిడి తర్వాత కూడా కొనసాగే ఒక సామాజిక వాస్తవం అని పేర్కొంటూ, 1950 నాటి ఉత్తర్వును మత-తటస్థంగా మార్చాలని 2007 రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సు చేసింది. గమనిక: ఇటీవలి చట్టపరమైన పరిణామాలు (మార్చి 2026) 1950 నాటి ఉత్తర్వును పునరుద్ఘాటించాయి, దీనివల్ల కులం, మతం మరియు సామాజిక న్యాయం యొక్క నిర్వచనంపై వివాదం తలెత్తింది.

## ఆర్ఆర్‌నగర్‌లో
# చలివేంద్రం ప్రారంభం



**కమ్మర్‌పల్లి ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల అర్అర్‌నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ సుశీల సాయన్న ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు పాలకవర్గం ఆధ్వర్యంలో చలివేంద్రం నీ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయాలను అన్నారు. గ్రామస్తులకు. రైతులకు. బాటసారిలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ప్రసాద్ కార్యదర్శి రాఘవేంద్ర, మహిళ సంఘము జ్యోతి, సత్య శ్రీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో
## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- ఎస్పీ రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 11. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ మహనీయుని సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ మరియు మహిళా సాధికారత కోసం చేసిన కృషి అపారమని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతల నిర్మూలనకు ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన పూలే, తన భార్య సావిత్రిబాయి పూలే ని విద్యావంతురాలిని చేసి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేశారు. చివరగా, పూలే కలలు గన్న వివక్ష లేని సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని నిత్య జీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే మనం ఆ మహనీయునికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని జ్యోతిరావు పూలే కి ఘనంగా నివాళులు అర్పించారు.

# మహత్మ జ్యోతి బాపూలే 200 వ జయంతి వేడుకలు







**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 11. (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలో మహత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొన్నారు. వారు మహత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మహత్మ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఆయన ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియం నిర్మాణానికి భూమి పూజ





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 11. (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రం లోని ఇందిరా గాంధీ స్టేడియం ప్రాంగణంలో రూ. 800.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఇండోర్ స్టేడియం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా శనివారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు, అదనపు కలెక్టర్ విక్టర్ ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు టియుఎఫ్ఐడిసి సహాయంతో అమలుచేయబడుతూ, ఆధునిక క్రీడా సదుపాయాలతో యువతకు ఉపయోగపడే విధంగా రూపొందించబడుతోందని, ఇందులో బ్యాడ్మింటన్ కోర్టులు, స్క్వాష్ కోర్ట్, ఇండోర్ షూటింగ్ రేంజ్, టేబుల్ టెన్నిస్ హాల్, యోగా హాల్, జిమ్నాసియం వంటి సదుపాయాలు ఏర్పాటు చేయబడనున్నాయని అన్నారు.ఇండోర్ స్టేడియం నిర్మాణం ద్వారా ప్రాంతీయ యువతకు ఉత్తమ క్రీడా వేదిక అందుబాటులోకి వస్తుందని, క్రీడా అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



# మహనీయుడు “పూలే” సేవలకు ఘన నివాళులు

– బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 11: మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి పూలే చిత్రపటానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కేశవ అసోసియేషన్ అధ్యక్షుడు శివ గౌడ్ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పూలే చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పూలే ఆశయాలను కొనసాగించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హిమాపురం వెంకటేష్ గౌడ్, మనోహరాబాద్ మండల అధ్యక్షుడు లాలేష్ గౌడ్, తూప్రాన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జల కృష్ణ, పర్సా సాయికుమార్, శ్రీకాంత్, బాయికాడ ముత్యాలు, గౌటి బాలేష్, స్వర్గాల నాగులు, ఎం. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త, మహనీయుడు జ్యోతి బా పూలే





అల్లాదుర్గం ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. గొప్ప సంఘసంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు జ్యోతి బా మహాత్మ పూలే అని అప్పాజీ పల్లి సర్పంచ్ గంధాలి రవి కొనియాడారు. మహాత్మ పూలే జయంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు పోరాడిన వీరుడన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు ఉండాలని , మహిళలకు విద్య అందించేందుకు కృషి చేయడంతో పాటు, మొదటి పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తిని పేర్కొన్నారు. జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ ,ప్రసాద్, దుర్గ ప్రసాద్, సాయిబాబా, జ్ఞానేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గడి పెద్దాపూర్‌లో జ్యోతిబాపూలే జయంతి వేడుకలను గడి పెద్దాపూర్ గ్రామంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కృష్ణ గౌడ్, సయ్యద్, రజనీకాంత్ లు మాట్లాడుతూ దినజనుల జీవితాల్లో వెలుగు రేఖ నింపిన మహనీయుడు జ్యోతిబాపూలే అని , కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాదిమంది ప్రజానీకం కోసం పోరాడిన ధీరుడన్నారు. అంటరానితనం నిర్మూలనకు కృషి చేయడంతో పాటు స్త్రీ, విద్య హక్కులు సాధికారత కోసం కృషి చేశారన్నారు. యువత ఆయన చూపిన బాటలో నడవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు విజయ్ ,అనిల్, శ్రీనివాస్, రమేష్ ,నాగిరెడ్డి, సాయి ,తదితరులున్నారు.

## ప్రజాస్వామ్యానికి

# అసలైన పునాది పూలే సిద్ధాంతాలు

– మహనీయుడు జ్యోతిరావు పూలే 199వ జయంతి – ప్రధానోపాధ్యాయులు సాంబయ్య



వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 11: వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహనీయుడు జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి, విజయ్ మోహన్ రాజు, ఖదీర్ పాషా, చార్లెస్, వెంకట్ రెడ్డి, జయసుధ, అమూల్య, నవనీత, రాధిక ప్రియదర్శిని, రేణుక దేవి, ప్రశాంతిదేవి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

– తొగుట మండల బీసీ జేఏసి అధ్యక్షుడు పాత్కుల వెంకటేశం



తొగుట, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని తొగుట మండల బీసీ జేఏసి అధ్యక్షుడు పాత్కుల వెంకటేశం సూచించారు. శనివారం తొగుట మండల కేంద్రంలో మండల బీసీ నాయకులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రమైన తొగుటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి జేఏసీ మండల అధ్యక్షుడు వెంకటేశం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల కృషి ఫలితంగానే నేడు బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యను అభ్యసించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పిట్ల సత్తయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఊళ్లేంగల సాయి ముదిరాజ్, జర్నలిస్ట్ జూపల్లి నర్సింలు, కుమార్, మాజీ సర్పంచు తోయేటి ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ కంకణాల, నర్సింలు, ఉదారి రమేష్, చందా స్వామి పంది రాజు, బండారి రమేష్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, రాజు, రమేష్, నరేందర్ గౌడ్, రమేష్ గౌడ్, సత్తయ్య, వినోద్, నర్సింలు, భానుచంధర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీపై పోరాడిన ‘ధీశాలి పూలే’

– ఘనంగా 199వ జయంతి వేడుకలు



నర్సాపూర్, ఎప్రిల్ 11 (ప్రజాజ్యోతి) సమాజంలోని దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మా జ్యోతిబాపూలే అందరికీ స్ఫూర్తిప్రదాత అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు కొనియాడారు. శనివారం నర్సాపూర్‌లో పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యశోధక్ సమాజ్ ద్వారా అణగారిన వర్గాల్లో పూలే చైతన్యం నింపారన్నారు. నేడు ‘కేంద్ర ప్రభుత్వం’ లేబర్ కోడ్ల ద్వారా కార్మిక హక్కులను కాలరాస్తోందని, పూలే ఆశయ సాధన కోసం కార్మికవర్గం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ గెజిటెడ్ హేడమాస్టర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి, సీఐటీయూ నాయకులు అన్నపూర్ణ, కుమార్, నాఘభూషణం, శ్రీనివాస్, అశోక్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్లు కేటాయించి పనులు ప్రారంభించాలి

– వంటి వాడు మార్కెట్ యార్డ్ పనులను అడ్డుకున్న రైతులు





ములుగు, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) ములుగు మండల పరిధిలోని వంటిమామిడి కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న భూమిని మార్కెట్ యార్డ్ అధికారులు చదును చేయడానికి పనులు ప్రారంభించగా భూములు ఇచ్చిన రైతులు తమకు ప్లాట్లు కేటాయించి రిజిస్ట్రేషన్ చేసి సంబంధిత కాగితాలు అందించినాక అభివృద్ధి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శనివారం మధ్యాహ్నం పనులను అడ్డుకొని రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. రెవెన్యూ మరియు మార్కెట్ కమిటీ అధికారులు రైతుల వద్ద నుండి సుమారు 82 ఎకరాల భూమిని సేకరించి ఎకరాకు 8లక్షల 50 వేల పరిహారం చొప్పున చెక్కులు అందజేశారు. పరిహారంతో పాటు భూములు కోల్పోయిన ప్రతి రైతుకు ప్లాట్లు కేటాయిస్తామని ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని రైతులు అన్నారు. గృహ సముదాయాలకు దగ్గరలోని భూమిని 250 గజాల ప్లాటులు ఏర్పాటు చేసిపి ప్రతి రైతుకు కేటాయించాలని కోరుతున్నారు. ప్లాట్లు కేటాయించకుండానే పనులు ప్రారంభించడంతో ఆగ్రహించిన రైతులు ధర్నాకు దిగి రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడం వల్ల సమాచారాన్ని తెలుసుకున్న గజ్వేల్ ఏసీపి నర్సింలు,ములుగు తహసిల్దార్ రవీందర్ రెడ్డి,ఎస్సై రఘుపతి లు కలిసి రాస్తారోకో నిర్వహిస్తున్న రైతుల వద్దకు వెళ్లి చర్చించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారం రోజుల్లో పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికిని రైతుల ఆందోళన విరమించకపోవడంతో రైతులను పోలీస్ స్టేషన్కు తరలించారు.

# అమ్మ అనుగ్రహంతో సుభిక్షంగా ఉండాలి

– వెల్కటూర్ చుట్టూ అద్భుతమైన రోడ్లు – గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి

– పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు







సిద్దిపేటఅర్బన్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):- పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండి అంతా మంచే జరగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామం లో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్కటూర్ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసామని, గ్రామానికి ఇరువైపుల డబుల్ రోడ్లు చేసుకున్నామని అన్నారు. పెద్దమ్మ తల్లి అనుగ్రహం తో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిశీచారు. పెద్దమ్మ దేవాలయానికి నావంతు సహకారం అందించానని గుర్తు చేసారు. భవిష్యత్ లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పూల బాలకృష్ణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లం ఎల్లం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ అర్తులకు వాటర్ పోస్తున్న సిబ్బంది

– ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త



దౌల్తాబాద్, ఏప్రిల్ 11: (ప్రజా జ్యోతి) ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త తీసుకొని ట్రాన్స్ఫార్మర్ అర్తులకు వాటర్ పడుతున్న సిబ్బంది. శనివారం మండల పరిధిలోని మహమ్మద్ షాపూర్ గ్రామంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు గ్రామ సర్పంచ్ గంధం ముత్యాలు చొరవతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. విద్యుత్ హర్తుల వద్ద వేడి ప్రభావం తగ్గించేందుకు గ్రామ సిబ్బందితో కలిసి నీరు పోయిస్తున్నారు. ఇటీవల పెరిగిన ఎండల కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాల ప్రమాదం పెరిగింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గ్రామ సపాయిలు ట్రాన్స్‌ఫార్మర్ పరిసర ప్రాంతాలను శుభ్రపరచి, నిరంతరం నీరు పోస్తూ చల్లబరుస్తున్నారు. ఈ చర్యల వల్ల ప్రమాదాలను కొంతవరకు నివారించవచ్చని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. అయితే, తాత్కాలిక చర్యలతో పాటు విద్యుత్ శాఖ అధికారులు శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# గ్రామాల్లో సిసిటివి కెమెరాల ఏర్పాటు చేయాలి

అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్





నంగునూర్,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):- మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సురక్షనేత్ర కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అన్నారు శనివారం నాడు రాజగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు మరియు ఉప సర్పంచులతో సి.సి.టి.వి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్,ఐపీఎస్ చేపట్టిన ‘సిద్దిపేట సురక్ష నేత్ర’ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు గ్రామాలలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యంగా గ్రామ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో తప్పనిసరిగా సి.సి.టి.వి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సి.సి.టి.వి కెమెరాలు ఉండటం వల్ల నేరాలు తగ్గుతాయని, ఒకవేళ ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే నేరస్తులను త్వరగా పట్టుకోవడానికి ఈ కెమెరాలు ‘మూడవ కన్ను’లా పనిచేస్తాయన్నారు,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని, గ్రామ రక్షణ కోసం సి.సి.టి.వి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి రవీందర్ ,సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను,రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి , రాజగోపాల్‌పేట్ ఎస్సై వివేక్ , నంగునూరు మండల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల వ్యాఖ్యలు సరికాదు

– మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు



మిరుదొడ్డి, ఏప్రిల్ 11, (ప్రజా జ్యోతి ) : మంత్రి హోదాలో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు మాజీ మంత్రి హరీష్ రావును విమర్శించడం సరికాదని మిరుదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, రైతులకు రుణమాఫీ చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, అయితే ఇంకా రుణమాఫీ అందని రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, అనేక మంది రైతులు ఇంకా బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిజంగా ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి చూపిస్తే, రుణమాఫీ కాని రైతులకు మరో అవకాశం కల్పించి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ప్రభుత్వం ఒకసారి అవకాశం ఇస్తే, రుణమాఫీ అందని రైతుల దరఖాస్తులను సేకరించి అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావుపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం ఎవరు మాట్లాడినా వారి మాటలను పరిగణనలోకి తీసుకోవాలని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు ఓఆర్ఎస్ అందజేత




కొండపాక ఏప్రిల్ 11(ప్రజాజోతి):- కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ గ్లూకోస్ ప్యాకెట్లు , ఫ్రూట్ జ్యూస్ బాటిల్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి , గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేష్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా విద్యార్థులకు లయన్స్ క్లబ్ వారు గ్లూకోస్ ప్యాకెట్స్ అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ మెంబర్ నవనీత ,ఇంచార్జ్ ప్రధానోపాపాధ్యాయులు ప్రసన్నమణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు మహాత్మా జ్యోతిబాపూలే

- పేదలకు విద్య వైద్యం అందించాలన్న మహనీయుడు
- ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ జరగాలి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్



**తాండూరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** పేదలకు ఉచిత విద్య వైద్యం రిజర్వేషన్ ఆఫ్ సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన పోరాటయోధుడు మహాత్మా జ్యోతిబాపూలే అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్ గుర్తు చేశారు. శనివారం రోజు మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత విద్య వైద్యంతో పాటు బీసీలకు చట్టసభలలో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారని చెప్పారు. సమాజంలో అణగారిన జాతులకు విద్య అందడం కోసం పూలే జరిపిన ఆత్మగౌరవ పోరాటం మరువలేనిదని అన్నారు. సమాజంలో అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఎన్నో అవమానాలు, ఆటంకాలు, ఇబ్బందులు ఎదురైన కూడ బలహీన వర్గాలకు విద్యను అందించడం కోసం తన జీవితాన్ని ధారా పోశారన్నారు. భార్యతో కలిసి దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించి నాటి కుల ఆధిపత్య ఉన్మాదులకు సవాలు విసిరిన ధైర్యశీలి అని కొనియాడారు. విద్య ద్వారా సామాజిక ఆర్థిక అసమానతలు తొలగుతాయనే నమ్మకంతో ముందుకెళ్ళిన మహనీయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు,సిపిఎం నాయకులు సతీష్, జైపాల్, శ్రీనివాస్,వెంకటప్ప, దస్తప్ప, తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

- మహిళలకు విద్యవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త
- యువత మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలి
- అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు దోరేటి సుధాకర్



**బంట్వారం ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే మహిళలకు విద్యవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త యువత మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలని అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు దోరేటి సుధాకర్ అన్నారు, శనివారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు దోరేటి సుధాకర్ మాట్లాడుతూ,,,, సమాజంలో కుల వివక్ష అంటరాని తనం పై పోరాటం చేసి వెనకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులను కల్పించి, మహిళలకు విద్యవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు పోచారం రాములు, జనరల్ సెక్రెటరీ సిరిపురం ప్రభాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవీందర్, కమిటీ ముఖ్య సలహాదారులు ఎం ఉదయ్, బిజెపి మండల అధ్యక్షులు మహేష్, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధిరాములు స్వామి, నూర్నంపల్లి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

– హాజరైన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతి బా పూలే 200వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా



డుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, రవికుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం, విద్యా కోసం పూలే కృషి చిరస్మరణీయం: కేయంఆర్

– ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**పరిగి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్ రావు పంతులు, మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, భాస్కర్, పార్టీ నాయకులు ఎదిరే కృష్ణా, బలాల, పట్టణవాసులు పాల్గొన్నారు.

# గర్భిణీ ఆరోగ్య పరిస్థితి విషమం

- సమయానికి స్పందించిన కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ
- అంబులెన్స్ ఏర్పాటు చేసి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు





**పరిగి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ 13వ వార్డు పరిధిలోని మందుల కాలనీకి చెందిన ఓ గర్భిణీ మహిళకు అత్యవసర సమయంలో అండగా నిలిచి, తన సేవా నిబద్ధతను చాటుకున్నారు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ. సౌజన్య మేటర్నిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ గర్భిణీ మహిళ ఆరోగ్య పరిస్థితి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా విషమించడంతో, మెరుగైన వైద్యం కోసం వెంటనే వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ స్పందించి, స్వయంగా ముందుకు వచ్చి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. అంబులెన్స్ సదుపాయం కల్పించి, గర్భిణీ మహిళను సురక్షితంగా వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వారు చూపిన చొరవ, సేవా దృక్పథం స్థానిక ప్రజల ప్రశంసలను అందుకుంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నానని కౌన్సిలర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం ఎప్పుడైనా అందుబాటులో ఉంటానని వారు స్పష్టం చేశారు. ఈ ఘటనతో 13వ వార్డు ప్రజల్లో కౌన్సిలర్ పై విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు తెలిపారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తాం



- జాతీయ మానవ హక్కుల పరిరక్షణ వేదిక సమీక్ష
- దోపిడీ వ్యవస్థను అంతమొందిస్తాం
- జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బి ఆర్ జగదీష్

**తాండూరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** ప్రస్తుతం జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి పేద ప్రజలకు అండగా నిలుస్తామని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ (ఎన్ హెచ్ ఆర్ పి) జోనల్ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బిఆర్ జగదీశ్ గుర్తు చేశారు. హైదరాబాద్ ఎల్బీనగర్ లో జరిగిన జోనల్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ అంశాలపై రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలపై జరుగుతున్న దోపిడి వ్యవస్థ ను అరికట్టడంతో పాటు, పేదల పైన అక్రమంగా పెట్టిన కేసులు కోర్టులలో పరిష్కారము కానీ సమస్యల కోసం మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అండగా ఉంటుంది అన్నారు. అలగే సమాజములో నిరుపేదలకు సేవా చేయడం కూడా ఓ కళగా భావించాలన్నారు. పేద ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన జాతీయ మానవ హక్కుల సంస్థను సంప్రదించాలని సూచించారు. ఇట్టి కార్య క్రమానికి ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ జాతీయ బోర్డు సభ్యులు పి స్వప్న,రాష్ట్ర క్రమశిక్షణ విభాగం అధ్యక్షుడు డి.వి.గోవింద్,తెలంగాణ జోనల్ అధ్యక్షుడు వడ్డె సాయిల్ రాజన్న(అంతారం),వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పకీరప్ప, ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణ ,భువనగిరి జిల్లా అధ్యక్షుడు రవినాయక్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అనిత,ప్రధాన కార్యదర్శి రోహన్‌కుమార్,ఉపా ధ్యాక్షులు సుమతి వివిధ ప్రాంతాలకు చెందిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా అన్నవాహిక క్యాన్సర్‌పై అంతర్జాతీయ సదస్సు ప్రారంభం





### 150 పైగా ఆంకాలజీ నిపుణులు హాజరు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** అత్యంత ప్రమాదకరంగా, ఆలస్యంగా గుర్తించబడే క్యాన్సర్లలో ఒకటైన అన్నవాహిక క్యాన్సర్‌పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును మాదాపూర్ లో ఉన్న ది వెస్టిన్ హోటల్ లో ఎస్బీటీఆర్ఎంసీఎఫ్ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు. బసవతారకం హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ డిసీజెస్ ఆఫ్ ది ఈసోఫాగస్ (ఐఎస్డీఈ), బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (బిఐఏసీహెచ్‌డఆర్ఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ (25 సంవత్సరాలు) వేడుకలు జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 150 పైగా ఆంకాలజీ నిపుణులు ఒకే వేదిక పైకి వచ్చారు. కెనడా, సింగపూర్, జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా దేశాల నుంచి ప్రముఖ వైద్య నిపుణులు, భారతదేశంలోని ప్రముఖ వైద్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ... ఇది ఒక చారిత్రాత్మక సందర్భం.ఎందుకంటే,ఇది తొలి ఇండియా ఎడిషన్. ఈ ప్రఖ్యాత వేదికకు ఆతిథ్యం ఇవ్వడం గౌరవకరమైన విషయం.ఈ సందర్భాన్ని మరింత విశిష్టంగా నిలబెట్టేది ఏమిటంటే,ఈ ఏడాది బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ చేసుకుంటుంది. 25 సంవత్సరాల నిరంతర క్యాన్సర్ సేవలు, పరిశోధన, విద్యా ప్రతిభను జరుపుకుంటోంది. ఈ సంస్థ ఒకే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్స కొద్దిమందికే కాకుండా ప్రతి భారతీయుడికి అందుబాటులో ఉండాలి. మా పరిశోధన ప్రయాణం ఎప్పుడూ కృత్రిమంగా కాకుండా,సహజంగా,లక్ష్యంతో సాగుతుంది. ఎందుకంటే, ఆధారాలపై ఆధారపడి చేసే వైద్యం రోగులకు కేవలం చికిత్సే కాదు, జీవించే అవకాశం ఇస్తుంది.దీంతో దేశంలోని అత్యధిక రోగులను చూసే ఆంకాలజీ కేంద్రాల్లో ఒకటిగా నిలుస్తూ,శస్త్రచికిత్సా శిక్షణ, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్తూ, సమాజానికి తిరిగి ఇవ్వాలనే లక్ష్యంతో నాన్–ప్రాఫిట్ సంస్థగా కొనసాగుతుంది.ఇక్కడ కేవలం వైద్యం చేయడం కాదు, ఒక వాగ్దానాన్ని నెరవేర్చుతున్నాం.వ్యాధితో పోరాడటంలో కఠినత, ఆశను పునరుద్ధరించడంలో కరుణ, ప్రతి రోగితో మానవత్వంతో నిలబడటం మా ధ్యేయమని అన్నారు.ఈ సదస్సు కేవలం ప్రసంగాల సమాహారం కాదు.ఇది ఆలోచనల కదలిక.మన ఆలోచనా విధానాన్ని సవాలు చేసే కొత్త భావనలు,వైద్య విధానాలను మార్చే ఆవిష్కరణలు,భవిష్యత్తును నిర్మించే భాగస్వామ్యాలు ఇక్కడ రూపుదిద్దుకుంటాయి. ఈరోజు భారతదేశం గ్లోబల్ ఆంకాలజీలో ఒక కీలక దశలో ఉంది.మన క్లినికల్ అనుభవం, రోగుల పరిమాణం,ప్రతిభ, పట్టుదల ఇవి కేవలం బలాలు కాదు, బాధ్యతలు. మనం ఇక గ్లోబల్ వైద్య వేదికలో భాగస్వాములే కాదు,దానిని మలుపు తిప్పే నాయకులం.అందుకు ఈ వేదికే సాక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు నారా బ్రాహ్మణి మాట్లాడుతూ... బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి స్థాపన వెనుక ఒక స్పష్టమైన దృక్పథం ఉందన్నారు. మా తాతగారు ఎన్టీ రామారావు ప్రేరణతో, ప్రతి ఒక్కరికీ వారి నేపథ్యం, సామాజిక, ఆర్థిక పరిస్థితి ఏమైనా నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ సంస్థ ఏర్పడిందన్నారు. గత 25 సంవత్సరాల్లో ఆ దృక్పథం ఒక లక్ష్యంగా మారిందన్నారు. క్లినికల్ నైపుణ్యాన్ని కరుణతో, పరిశోధనను బాధ్యతతో, ఆవిష్కరణలను సమగ్రతతో కలిపిన రూపమే ఈరోజు చూస్తున్నారన్నారు. ఈ సిల్వర్ జూబ్లీ సందర్భంగా మనం ఇప్పటి స్థితిని చూసే కంటే, వచ్చే 25 సంవత్సరాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై ఎక్కువగా ఆలోచిస్తున్నామని చెప్పారు. భారతదేశం ఆంకాలజీలో ఒక కీలక దశలో ఉందన్నారు. మన దగ్గర విస్తృత క్లినికల్ అనుభవం, ప్రతిభావంతమైన వైద్యులు, క్లిష్ట కేసుల నుంచి నేర్చుకునే ఆసక్తి, విభిన్న జనాభా ఉందని తెలిపారు. ఐఎస్డీఈ ఇండియా ఎడిషన్ 2026 అర్థవంతమైన చర్చలకు ప్రేరణ ఇవ్వాలని, స్థిరమైన భాగస్వామ్యాలను పెంపొందించాలని, భవిష్యత్ వైద్య సేవలను మార్గనిర్దేశం చేసే ఆవిష్కరణలకు నాంది పలకాలని ఆశిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మెడికల్ డైరెక్టర్ & చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్, ఐఎస్‌డిఈ అధ్యక్షుడు డాక్టర్ టీ సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశాన్ని గ్లోబల్ స్థాయిలో అన్నవాహిక క్యాన్సర్ వ్యతిరేక పోరాటంలో బలంగా నిలబెట్టే కీలక ఘట్టమని తెలిపారు. ఒక క్లిష్టమైన వ్యాధికి పరిష్కారం కనుగొనే ఉత్సుకతతో వచ్చామన్నారు. ఈ వ్యాధిని ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల్లో భిన్నంగా చికిత్స చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడికి వచ్చినప్పుడు కంటే, మరింత జ్ఞానం, అనుభవంతో తిరిగి వెళ్లాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# అడ్డంకులు అడ్డుకాలేవు - హోప్ సేవలు భేష్

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు మరవలేనివి అని, సమాజానికి తనవం తుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, హోప్ సేవలు భేష్ అని అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు అభినందించారు... ప్రతి వారం నిర్వహిచే అన్న దాన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం 179వ వారం అన్న వితరణ కార్యక్రమం గంగారంలోని హోప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విజకుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రదాలు వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు.అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలేకు భారత రత్న ఇవ్వాలి

: గట్యా నాయక్ డిమాండ్



**పరిగి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పరిగి నియోజకవర్గంలో బీఎంపీ పార్టీ నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పాత్లావత్ గట్యా నాయక్ మాట్లాడుతూ, సామాజిక సమానత్వానికి పునాది వేసిన మహాత్మా జ్యోతిబా పూలే దంపతులకు భారత ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. పూలే విద్య, మహిళా సాధికారత, కుల వివక్ష నిర్మూలన కోసం చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని అన్నారు. 1848లో బాలికల విద్య కోసం పాఠశాల స్థాపన, సత్యశోధక్ సమాజం ఏర్పాటుతో సమాజంలో మార్పు తీసుకువచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులు

సమానత్వ సమాజం కోసం

పూలే ఆశయాల సాధనకు కృషి: ఎం.వెంకటయ్య



**పరిగి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎం.వెంకటయ్య మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న అసమానతలను నిర్మూలించేందుకు జీవితాంతం పోరాడిన మహనీయుడని అన్నారు. అణగారిన వర్గాల విద్య, మహిళల హక్కుల కోసం ఆయన చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం ఆయన ఆశయాలని, వాటి సాధన కోసం సిపిఎం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పూలే చూపిన దారిలోనే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి హబీబ్, సత్యయ్య, మహిపాల్ రెడ్డి, సత్యయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలను ఛేదించిన దార్శనికుడు

– కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి

– "మహాత్మా జ్యోతిరావు పూలే" జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు..

– జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించాడు. తల్లి చిమ్నాబాయి తండ్రి గోవిందరావు

సమాజంలో సగభాగమైన మహిళలు అభివద్ధి చెందకుండా సమాజం పురోగతి చెందదని పూలే నమ్మాడు అందుకే స్త్రీలు విద్యావంతులు కావాలని భావించాడు. ఇతరులకు ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించాడు. సావిత్రిబాయిని 1846 –1847లో అహ్మదాబాద్‌లో టీచర్ ట్రైనింగ్‌కు పంపించాడు.

చదువుకునే హక్కులో అందరికీ సమానత్వం కల్పించాలని నాటి హంటర్ కమీషన్ కు వినతిపత్రం సమర్పించిన మహాత్మా పూలే. తన భార్య సావిత్రిబాయితో కలిసి 1848లో తొమ్మిది మందితో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారు. పూలే దంపతులు అనేక సంస్కరణలు చేపట్టి సామాజిక విప్లవానికి బాటలు వేసారు స్వేచ్ఛ సమానత్వం ఐక్యమత్యం మానవత్వంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు పూలే శూద్రులనుఅతిశూద్రులను భావదాస్యం నుంచి విముక్తుల్ని చేయాలని భావించాడు. ప్రగతి శీల భావజాల వ్యాప్తికోసం పూలే సాహిత్యాన్ని పత్రికారంగాన్ని ఎంచుకున్నాడు "గులాంగిరి" "తృతీయరత్న" "పౌరోహిత్యం బండారం" సార్వజనిక సత్యధర్మం" "సేద్యగాడి చెర్నకోల""హెచ్చరిక" తదితర ఎన్నో గ్రంథాలు రాసి, ప్రచురించాడు. అంతేకాదు "దీనబంధు" అనే వారపత్రికను ప్రారంభించాడు. కార్మికుల, కర్షకుల సమస్యలు, బీదల బాధలు, ఇతర సామాజిక సమస్యలెన్నో ఈ పత్రికలో అచ్చయ్యేవి సామాజిక ప్రజాస్వామ్యం సాధించటమే భారతదేశానికి ముఖ్యమని మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువు అని భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ ప్రకటించాడు. సమసమాజ స్థాపన కోసం నిరంతరం తపిస్తూ అనారోగ్యంతో పూలే 1890 నవంబర్ 28న మరణించాడు. కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింపజేసిన క్రాంతిజ్యోతి. వెట్టి బతుకుల్లో తొలిపొద్దు మహాత్మ "జ్యోతిరావు పూలే"కు జోహార్లు.



**సేకరణ : ఆనంద అనుదీప్ జర్నలిస్ట్**

## ఏప్రిల్ 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కొడిమ్యాల, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుండి 10 తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ telanganams.cgg.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.



## గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతి బాపూలే

ఘనంగా మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు,

ఎండపల్లి,ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి: విద్యా,చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని, విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన గొప్ప సామాజిక సంస్కర్త మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి అన్నారు.



మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో వర్ణ ,కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని, అటువంటి పరిస్థితుల్లో వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే దంపతులు అని కోనియాడారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి అందరూ కోనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి,గ్రామ సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి,బహుజన బాంధవులు,విద్యాభిమానులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు,

## విద్యకు పూలే ఆద్యుడు..

కథలాపూర్‌లో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

కథలాపూర్, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను కథలాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా



నిర్వహించారు. మండలంలోని తకళ్ళపెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన జయంతి వేడుకల్లో సర్పంచ్ భూపెల్లి రాజగంగారం జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలోనే భారతీయ విద్యార్థులు చదువుకోడానికి సొంత డబ్బుతో పాఠశాలను ఏర్పాటు చేసి, పాఠ్య పుస్తకాలు అందజేశారని గుర్తు చేశారు. సమాజంలోని అంటరానితనం, కులవివక్షను రూపుమాపడంతో పాటు మహిళా విద్యను ప్రోత్సహించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు. జ్యోతిబాపూలే ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు

వేములవాడ,ఏప్రిల్,11:ప్రజాజ్యోతి.



మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు ప్రముఖ భారతీయ సామాజిక సంస్కర్త, కుల వ్యతిరేక ఉద్యమకారుడు మరియు మహిళా విద్యా ఉద్యమ మార్గదర్శకుడు. అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం పోరాడుతూ, 1848లో పూణేలో బాలికల కోసంఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మొదటి పాఠశాలను స్థాపించారు. సమాజంలో సమానత్వం కోసం 'సత్యశోధక్ సమాజ్'ను నెలకొల్పారు. మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడిగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానంపై అక్షరంతో యుద్ధం చేసిన మహాత్ముడు పూలే

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్యేమేడిపెల్లి సత్యం

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 11( ప్రజాజ్యోతి ) అజ్ఞానంపై అక్షరంతో యుద్ధం చేసిన మహాత్ముడు పూలే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా






అధ్యక్షుడు,ఎమ్మెల్యేమేడిపెల్లి సత్యం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు కరీంనగర్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్ సంయుక్త ఆధ్వర్యంలో డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి కూడా ఎమ్మెల్యేతో పాటు సుడా చైర్మన్, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కార్పొరేటర్లు వరాల నరసింగం, పర్వతాల మల్లేశం తదితరులు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్త్రీ విద్యా ప్రదాత మహాత్మా జ్యోతిబా పూలే అడుగుజాడల్లో నడవడమే మన లక్ష్యమని అన్నారు. సామాజిక న్యాయం కోసం, కులవివక్ష, అంటరానితనం, అణిచివేతకు వ్యతిరేకంగా పూలే జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యకు పునాది వేసి విద్యా జ్యోతిని వెలిగించారని గుర్తుచేశారు.పూలే స్ఫూర్తితోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయం దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వారి అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, పూలే ఆశయ సాధన కోసం అందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, పురం రాజేశం, మల్లికార్జున రాజేందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు వరాల నరసింగం, పర్వతాల మల్లేశం, గడ్డం శ్రీనివాస్, వెన్నం రజిత రెడ్డి, రాచకొండ ప్రభాకర్, వంగల విద్యాసాగర్, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, కుంభాల రాజు కుమార్, రామిడి రాజిరెడ్డి, మూల జైపాల్, పులి అంజయ్య గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, గడప శ్రీనివాస్, సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి ) సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్.. డీసీసీ



అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు. సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం సాధ్యమని.. చదువును నిర్లక్ష్యం చేయవద్దని యువతకు సూచించారు. ఆ రోజుల్లోనే చదువు గొప్పతనం తెలుసుకొని.. బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి.. బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ముగ్గురు గురువుల్లో ఒకరైన పూలే కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో



అంతరాలు తగ్గించేందుకు కృషి చేస్తుందని వివరించారు. అందులో భాగంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం లభిస్తుందని.. జ్ఞానంతో మన సమస్యలు మనమే పరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి కి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంతమని గుర్తు చేశారు.మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## బీసీ సాధికారిత సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలు

వేములవాడ,ఏప్రిల్,11:ప్రజాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే ఆశ యాలను,సిద్ధాంతాలను ప్రభుత్వాలు చిత్త శుద్ధితో కొనసాగిం చాలి జ్యోతిబా పూలే కలలు నిజం కావాలంటే బీసీ జనాభన హ క్కులను,ఆత్మగౌరవన్ని ,సంక్షేమాన్ని ప్రభుత్వాలు కల్పించాలి కేంద్రంలో పెండింగ్లో తర అన్ని రంగాల్లో ముందంజ లో ఉండాలని ఎంతో శ్రమించార ని,అహర్నిశలు కృషి చేశారు విద్య చాల విలువైనదని,విద్య వజ్రాయుధం లాం టిదని,విద్య నేర్చుకుంటే వారి భ విష్యత్తుకి బంగారు బాట వేస్తుందని మహా త్మా జ్యోతిబా పూలే భావించి త న స్వంత ఖర్చులతో కొన్ని బడు లను కట్టించి



ఉన్న బీసీ బిల్లులను,చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లను,మహిళా రిజర్వే షన్లలో బీసీ మహిళలకు సబ్ కోటాను పార్లమెంట్లో ఆమోదిం చాలి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలి! కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి పొలాస నరేం దర్ ఇంచార్జ్ తెలంగాణ బీసీ సా ధికారిత సంఘం ఆధ్వర్యంలో అట్టడుగు,బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే గారి 199 వ జయంతి వేములవాడ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మహాత్మా జ్యోతిబా పూలే జయం తి వేడుకల సందర్భంగా బీసీ సా ధికారిత సంఘం ఉత్తర తెలంగా ణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేం దర్ మాట్లాడుతూ, జ్యోతిబా పూ లే అట్టడుగు, బడుగు బలహీన వర్గాల వారు ఆర్థికంగా, సామాజి కంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉ ద్యోగ పరంగా,రాజకీయంగా తది నిరు పేదలకు విద్య నేర్పించారని,తనసతీమణిసావిత్రీ బాయి పూలే సైతం బడికి పం పించి గొప్ప విద్యావంతురాలిని చేసి మహిళల్లో ఎంతో చైతన్యం తీసుకువచ్చార ని,సావిత్రి బాయి పూలే భారత దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంతో మంది మహిళల ను విద్యా వంతులుగా తీర్చి దిద్ది న ఘనత సావిత్రి బాయి పూలే దక్కిందని రాష్ట్ర బీసీ నేత పొలా స నరేందర్ అన్నారు. బీసీ సాధికారిత సంఘం పట్టణ అధ్యక్షులు తూపుకారి సత్తయ్య ,ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెం కటేష్, జిల్లా బీసీనేతలు ఉయ్యా ల భూమయ్య గౌడ్,బుర్ర దశగౌ డ్,పిన్నింటి హన్మాండ్లు, మల్లారం లింగంపల్లిదేవయ్య, చింతల కోటి రామస్వామిగౌడ్, కనపర్తి సుధాక ర్ ,కోరుధాల, తిరుపతి,కుంభం,రవీందర్ ,చేను, హీలపతి, ముద్రకోలలింబాద్రి,ముద్రకోలగణేష్,ముద్రకోల నర్సయ్య,కత్రోజు ప్రభాకర్, ఆర్ఎంపీడాక్టర్, రామస్వామి ఓ న్నారపు దేవయ్య, తూం రాజు ధండ్ల జంపయ్య ,ఉడుతల లింగ య్య, గోగి కారి రాజు,వలిగేటి శం కర్, అద్దెంకి సత్తయ్యతదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

ఎండపల్లి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి: మాజీ మంత్రి సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి రావడంపై, ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన



ప్రముఖ వైద్యులు, డాక్టర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగాధరి శేఖర్,అలాగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేస్తూ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కొడిమ్యాల, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని విజ్ డమ్ పాఠశాలలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కడమెడ కళాసాహితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా



హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో కడమేడ కళాసాహితి అధ్యక్షుడు మల్లారపు రాజయ్య,కార్యదర్శి ఇనుగంటి సత్యానందం ,వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళుల ర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి

ఇల్లంతకుంట ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



సందర్భంగా పూల మాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి .ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భరతమాత ముద్దు బిడ్డ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి,నిత్య స్ఫూర్తిప్రదాతగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య–శ్రీనివాస్ , వార్డ్ మెంబర్ రాములు, యువకులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు, కండ్లకోయలో నిర్వహణ

మేడ్చల్,ఏప్రిల్11 (ప్రజాజ్యోతి):
మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ నియంత్రణ మరియు నియంత్రణ పటిష్టత దినోత్సవం' సందర్భంగా కండ్లకోయలోని సి.ఎం.ఆర్ ఫార్మసీ కళాశాలలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు, ర్యాలీ శనివారం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల ముగింపుగా ఈ కార్యక్రమాన్ని





చేపట్టారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సి. ఉమ గౌరి యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచనల మేరకే వినియోగించాలని సూచించారు. సైబరాబాద్ నార్కోటిక్స్ డీఎస్పీ పి. భిక్షపతి రావు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ యువతను అప్రమత్తం చేశారు.సి.ఎం.ఆర్ గ్రూప్ చైర్మన్ సి.హెచ్. గోపాల్ రెడ్డి ఔషధాల దుర్వినియోగంపై అవగాహన అవసరమని పేర్కొనగా, జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. వేణుగోపాల్ శర్మ మందుల విక్రయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. లక్ష్మీ నారాయణ డ్రగ్స్ నియంత్రణ చర్యలు, QR కోడ్ వెరిఫికేషన్, ఫిర్యాదు వ్యవస్థపై వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పెయింటింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫార్మసిస్టుల్లు, కెమిస్టుల్లు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకం..

## కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

హనుమకొండ,
జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి)
ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకమని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, శనివారం హనుమకొండ కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ



ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఔషధ పరిశీలకుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి హాజరయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, ఈగల్ బృందం పరిశీలకుడు రవీందర్ పాల్గొన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మానవ శరీరం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మోతాదు ప్రకారం, డాక్టర్ సూచనల ప్రకారం మాత్రమే ఔషధాలు వాడాలని అన్నారు. సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్



వాడకూడదని, దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏర్పడి భవిష్యత్తులో మందులు పనిచేయని స్థితి వస్తుందని
నకిలీ మందుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మందుల నాణ్యతను తనిఖీ చేయడానికి ప్యాకింగ్‌పై ఉన్న QR కోడ్ లను స్కాన్ చేయాలని సూచించారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్: 1800-599-6969 కు సమాచారం ఇవ్వాలని కోరారు.
గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వీటి సరఫరా విక్రయాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. తెలంగాణ ఈగల్ బృందం ప్రతినిధులు మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు ఇతర దురాలవాట్లపై ప్రజలకు చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఔషధాల సరైన వినియోగం, నిబంధనల పాటింపు మరియు ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యజమానులు, ఫార్మసిస్టులు మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:
సంగారెడ్డి, ఏప్రిల్ 11:– మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, మహిళా విద్య కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంస్కర్తగా ఆయనను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలో డిగ్రీ, జూనియర్ కళాశాలల బాలికలకు



హాస్టల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే సేవలను గుర్తుచేశారు. పూలే దంపతుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.జిల్లాలో బీసీ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం సి.ఎస్.ఆర్ నిధుల కింద రూ.35 లక్షలతో ట్రంక్ బాక్సులు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే రూ.1.52 కోట్ల వ్యయంతో హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్-ఇన్-వన్ గైడ్స్ అందజేసినట్లు, గత సంవత్సరం పదవ తరగతిలో 99.5 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా గ్రూప్స్, యూపీఎస్సీ పరీక్షలకు కోచింగ్‌తో పాటు అవసరమైన మెటీరియల్ అందించామని కలెక్టర్ తెలిపారు.బి సి ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్





పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

మొదటిపేజీ తరువాయి..
కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు ఫూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు ఫూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫూలేను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు.

## 20న మోతెలో భారీ బహిరంగ సభ

మొదటిపేజీ తరువాయి..
జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.



## ఎక్సైజ్ కమిషనర్ తీరుతో మనస్తాపం

మొదటిపేజీ తరువాయి..
ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సామాజిక మాధ్యమం ద్వారా ప్రకటించారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలతో మనస్తాపం చెంది, ఆస్పత్రి పాలైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలు, వేధింపులు తట్టుకోలేకే ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. బదిలీల్లో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. లోయర్ క్యాడర్ ఉద్యోగుల ముందు కమిషనర్ ఇష్టానుసారం మాట్లాడడం బాధ కలిగించిందని భావోద్వేగానికి గురయ్యారు. ఆత్మాభిమానాన్ని చంపుకొని ఉద్యోగం చెయ్యలేనంటూ ప్రభుత్వానికి డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి లేఖ సైతం రాశారు.

## అరుదైన దృశ్యం

మొదటిపేజీ తరువాయి..
సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్



నిర్దేశిస్తుంటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు. తాజాగా వీరిద్దరు ముచ్చటించుకోవడం ఆసక్తికర పరిణామంగా చ ఎప్పుకోవాలి.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967